మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,

https://www.sreechakranews.com

శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 256 | కర్నూలు | శనివారం,31-10-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

బలపడుతున్న వాయుగుండం



- ఏపీలో రేపటి నుంచి మళ్లీ వర్షాలు..!

అమరావతి, అక్టోబర్ 30:(శ్రీచక్ర)అర్నబ్ తుఫాన్ ధాటికి కకావికలమైన ఆంధ్రప్రదేశ్ కోలుకోక ముందే మరో ముప్పు తరుముకొస్తోంది. అండమాన్ సముద్రం, దాన్ని ఆనుకుని ఉన్న నికోబార్ దీవులపై కేంద్రీకృతమైన అల్పపీడనం రేపు ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్ర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. తర్వాత 2 రోజుల్లో ఇది పశ్చిమ వాయవ్య దిశగా ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదిలే అవకాశం ఉందని వెల్లడించింది. దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు (ఒఖ ఖీజీతినిబ) కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తోంది.తాజా అంచనాల ప్రకారం రేపు మన్యం, అల్లూరి, పోలవరం, కోనసీమ, పశ్చిమగోదావరి, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, మిగతా జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అలాగే ఆదివారం కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురుస్తాయని, మిగతా జిల్లాల్లో కొన్నిప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.సోమవారం కూడా తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురుస్తాయని, మిగతా జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మరోవైపు ఇవాళ సాయంత్రం 6 గంటల నాటికి కోనసీమ జిల్లా నగరంలో 91.5మిమీ, పశ్చిమగోదావరి తణుకులో 81.2మిమీ, అనకాపల్లి జిల్లా చోడవరంలో 80.2మిమీ, కోనసీమ జిల్లా మామిడికుదురులో 54.2మిమీ, అనకాపల్లి జిల్లా దేవరపల్లిలో 52.5 మిమీ చొప్పున వర్షపాతం నమోదైందని తెలిపారు.

తుఫాన్ అనంతరం సాధారణ పరిస్థితుల పునరుద్ధరణకు ప్రభుత్వ నిరంతర కృషి

సీఎం చంద్రబాబు

అమరావతి, అక్టోబర్ 30:(శ్రీచక్ర),ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొగల్తూరు ప్రాంతంలో క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లే ముందు మరోసారి సమీక్షించారు. విద్యుత్, రహదారులు, సమాచార వ్యవస్థల పునరుద్ధరణలో పురోగతిని అధికారులు వివరించారు. విద్యుత్ పునరుద్ధరణలో ఇతర రాష్ట్రాల నుంచి సహకారం తీసుకుని పనులు వేగవంతం చేసారు. ఇంకా ఇబ్బందులున్న ప్రాంతాల్లో పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయి. చివరి వ్యక్తికీ సహాయం అందే వరకూ విశ్రమించేది లేదని చంద్రబాబు అన్నారు.ప్రతిశాఖలో గ్రామ స్థాయిలో జరుగుతోన్న సహాయక చర్యలను తెలుసుకున్నారు.చివరి వ్యక్తికి సహాయం అందే వరకు, సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యేవరకు ఇదే సంకల్పంతో పనిచేయాలని అధికారులకు సీఎం సూచించారు. సీఎం స్వయంగా క్షేత్రస్థాయి సిబ్బందితో మాట్లాడుతుండటంతో యుద్ధ ప్రాతిపదికన యంత్రాంగం పనులు పూర్తి చేసింది. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో నేటి ఉదయం 10 గంటల వరకూ ఉన్న పరిస్థితులను సమీక్షలో సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు తీసుకువచ్చేందుకు ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పనిచేస్తోంది. విద్యుత్, రవాణా, సమాచార వ్యవస్థల పునరుద్ధరణతో ప్రజల ఇబ్బందులను తగ్గించేందుకు వివిధ శాఖలు క్షేత్రస్థాయిలో పనులు కొనసాగిస్తున్నాయి. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిన 5,404 గ్రామాల్లో 4,881 గ్రామాలకు సరఫరా పునరుద్ధరించారు. సుమారు 90 శాతం గ్రామాల్లో విద్యుత్ తిరిగి అందుబాటులోకి వచ్చింది. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో ప్రభావితమైన 552 సబ్‌స్టేషన్లలో 513 పునరుద్ధరించారు. సుమారు 93 శాతం పునరుద్ధరణ పూర్తికాగా, మరో 39 సబ్‌స్టేషన్లు పునరుద్ధరించాల్సి ఉంది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో విద్యుత్ సరఫరా నిలిచిన గ్రామాలన్నింటికీ సరఫరా పునరుద్ధరించారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో ప్రభావితమైన 509 ప్రధాన 33 కేవీ ఫీడర్లలో 489, అలాగే 2,958 గ్రామీణ, స్థానిక సరఫరాకు సంబంధించిన 11 కేవీ ఫీడర్లలో 2,355 పునరుద్ధరించారు. తీవ్ర ప్రభావం పడిన కోనసీమలో 316 గ్రామాలకు గాను 87 గ్రామాల్లో, పశ్చిమ గోదావరిలో 318 గ్రామాలకు గాను 154 గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరించారు. ఈ రెండు జిల్లాల్లోనే ఇంకా 393 గ్రామాలకు సరఫరా పునరుద్ధరించాల్సి ఉంది. కృష్ణా జిల్లాలో ఏపీసీపీడీసీఎల్ పరిధిలో ప్రభావితమైన 915 గ్రామాల్లో 867 గ్రామాలకు విద్యుత్ పునరుద్ధరించారు. మొబైల్ సమాచార సేవల పునరుద్ధరణలోనూ పురోగతి. వివిధ సంస్థలకు చెందిన 1,045 ప్రభావిత మొబైల్ టవర్లలో 661 పునరుద్ధరించారు. మరో 384 టవర్ల పునరుద్ధరణ మిగిలి ఉంది. ఆర్ అండ్ బీ రహదారులపై కూలిన మొత్తం 2,270 చెట్లను తొలగించారు. ఒక్క కోనసీమ జిల్లాలోనే 1,334 చెట్లను తొలగించి రహదారులపై అడ్డంకులను తొలగించారు. ఆర్అండ్ బీ రహదారులపై 137 చోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడగా, 119 చోట్ల రాకపోకలను పునరుద్ధరించారు. తుఫాను కారణంగా 2,425.45 కిలోమీటర్ల దెబ్బతిన్న ఆర్ అండ్ బీ రహదారులు. శ్రీకాకుళంలో ఒక చోట నీటి ప్రవాహం కారణంగా ఒకవైపునే రాకపోకలు సాగుతున్నాయి. జలవనరుల శాఖ పరిధిలో ప్రభావితమైన 78 చెరువులు, 22 కాలువలు కలిపి మొత్తం 100 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ పూర్తయింది. 16 జిల్లాల్లో 3,52,254 హెక్టార్లలో వ్యవసాయ పంటలు ముంపునకు గురయ్యాయి. ఉద్యాన పంటలు 23,211 హెక్టార్లలో ప్రభావితమయ్యాయి. టనష్టంపై రాష్ట్రానికి కేంద్ర బృందాలు...వాస్తవ పరిస్థితులు వివరించి పంట నష్టంపై కేంద్ర సాయం పొందేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అక్టోబర్ 26 నుంచి 29వ తేదీ వరకు వర్షాల వల్ల రాష్ట్రానికి సుమారు 380 టీఎంసీల నీరు వచ్చినట్లు అంచనా....ఇంకా కొనసాగుతోన్న వరద ప్రవాహాలు సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లలో 4.68 టీఎంసీల నీరు అదనంగా చేరింది.

12 గంటల్లోనే స్థానిక ఎన్నికల ఫలితాలు

- పోలింగ్, కౌంటింగ్ పై ఎస్ఈసీ కీలక ఆదేశాలు..!

అమరావతి, అక్టోబర్ 30:(శ్రీచక్ర) ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల పరిశీలకులు, పోలీసు అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఇవాళ ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా ఎన్నికల విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం, పక్షపాత ధోరణికి తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పించాలని ఆదేశించారు. విజయవాడలోని తన కార్యాలయం నుంచి కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో ఆయన మాట్లాడారు. ంశ్రీబనీ ఖీవజీట స్థానిక ఎన్నికలపై ఎస్ఈసీ కీలక నిర్ణయం- నామినేషన్లు, అఫిడవిట్లపై హైకోర్టుకు హా?మీ..! ఎన్నికల నిర్వహణ, శాంతిభద్రతలు, రాజకీయ పార్టీల నుంచి అందుతున్న ఫిర్యాదులు, తదుపరి విడత ఎన్నికల సన్నద్ధత, పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై ఎస్ఈసీ సమీక్షించారు. ఎన్నికల ప్రారంభ దశలో 7 జిల్లాల్లో ఘటనలు చోటు చేసుకోవడంతో పలు ఫిర్యాదులు అందాయని ఆయన తెలిపారు. నామినేషన్ల దాఖలకు ఆటంకాలు కల్పించడం, అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డుకోవడం, ఎన్నికల సిబ్బందిపై ఒత్తిడి తీసుకురావడం వంటి అంశాలపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రతి ఫిర్యాదును డీజీపీ, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లకు పంపించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాత ధోరణి అత్యంత ముఖ్యమని, న్యాయం జరగడమే కాకుండా ప్రజలకు న్యాయం జరిగినట్లు స్పష్టంగా కనిపించాలని ఎస్ఈసీ స్పష్టం చేశారు. ఎన్నికల అక్రమాలు, అవకతవకలపై ఫిర్యాదులు అందినప్పుడు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి అన్ని రికార్డులు న్యాయపరమైన పరిశీలనకు లోబడి ఉంటాయని, అభ్యంతరాలు ఉన్నవారు ఎన్నికల ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చని తెలిపారు.ఎన్నికల సమయంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టడం అధికారుల ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. హింసాత్మక ఘటనలను పూర్తిగా నివారించగలిగితే ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు. తదుపరి విడత పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, తుఫాను ప్రభావిత జిల్లాల్లోనూ అధికారులు చేస్తున్న ఎన్నికల సన్నద్ధతను అభినందించారు. పోలింగ్‌కు ముందు 48 గంటల నిశ్శబ్ద కాలానికి సంబంధించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఎస్ఈసీ ఆదేశించారు. మద్యం విక్రయాల నిషేధం, ఎన్నికల ప్రచారంపై వర్తించే ఆంక్షలను ప్రజలకు, రాజకీయ పార్టీలకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు పత్రికా ప్రకటనల ద్వారా నిబంధనలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఎన్నికల ప్రచారం కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన స్థానికేతర రాజకీయ నాయకులు, కార్యకర్తలు నిబంధనల ప్రకారం సంబంధిత పట్టణ స్థానిక సంస్థల పరిధిని విడిచివెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పెళ్లి పేరుతో పరిచయం.. నమ్మించి హత్యలు!

20 మంది మహిళల ప్రాణాలు తీసిన సైనైడ్ మోహన్.. ప్రేమ, పెళ్లి ముసుగులో సాగిన ఘోర నేరాల పరంపర

(డా.కె.హరినాథ రెడ్డి)

పెళ్లి అనేది రెండు మనసులను, రెండు కుటుంబాలను కలిపే పవిత్ర బంధం. జీవిత భాగస్వామి కోసం ఎదురుచూస్తున్న మహిళలకు వివాహం పేరుతో పరిచయమై, నమ్మకం కలిగించి, చివరకు వారి ప్రాణాలనే తీసిన కిరాతకుడి కథ ఇది. కర్ణాటకకు చెందిన మాజీ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ మోహన్ కుమార్ అలియాస్ 'సైనైడ్ మోహన్' సాగించిన నేరాల పరంపర దేశవ్యాప్తంగా సంచలనంసృష్టించింది.పెళ్లి చేసుకుంటాననినమ్మించడం,బంగారు ఆభరణాలుదోచుకోవడం సైనైడ్‌తో హత్య చేయడం.. ఇలా పక్కా ప్రణాళికతో సాగినఅతడినేరాలు పోలీసులదర్యాప్తులోఒక్కొక్కటిగావెలుగులోకి వచ్చాయి.

పెళ్లి సంబంధాలే లక్ష్యంగా..: మోహన్ కుమార్ 2003 నుంచి 2009 మధ్యకాలంలో పెళ్లి సంబంధాల కోసం ఎదురుచూస్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకున్నాడు. కట్నం అవసరం లేదని, పెళ్లి చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని నమ్మబలికేవాడు. తన అసలు గుర్తింపును దాచిపెట్టి, వివిధ పేర్లతో మహిళలకు పరిచయమయ్యేవాడు. మాటలతో వారిని ఆకట్టుకుని, వారి నమ్మకాన్ని సంపాదించేవాడు. పెళ్లి చేసుకుని జీవితాంతం తోడుగా ఉంటాననే భరోసా కల్పించి,వారినితన ఉచ్చులోకిలాగేవాడు.వివాహం కోసం సంబంధాలు వెతుకుతున్న మహిళల ఆశలను, వారి వ్యక్తిగత పరిస్థితులను తన నేరాలకు అనుకూలంగా మలుచుకున్నాడు. అతడి మాటలను నిజమని నమ్మిన మహిళలు, అతడితో ప్రయాణించేందుకు అంగీకరించేవారు. అదే వారి జీవితాల్లో చివరి ప్రయాణంగా మారుతుందని ఊహించలేకపో యారు.

బంగారం, నగదు దోపిడీకి పక్కా పథకం: మహిళలతో పరిచయం పెరిగిన తర్వాత వారిని ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లేవాడు. అక్కడి లాడ్జీల్లో బస చేసిన అనంతరం పెళ్లి ఆచారాలు పూర్తి చేయాలనే నెపంతో మరో ప్రదేశానికి వెళ్లాల్సి ఉందని చెప్పేవాడు. ఆభరణాలు, నగదును గదిలోనే భద్రపరచాలని నమ్మించేవాడు. మహిళలు అతడి మాటలు నమ్మి తమ విలువైన వస్తువులను గదిలో ఉంచిన తర్వాత వాటిని దోచుకుని పారిపోయేవాడు. అయితే అతడి నేరాలు కేవలం దోపిడీతో ఆగలేదు. తనను నమ్మిన మహిళలను అడ్డు తొలగించుకోవడానికి అత్యంత ప్రమాదకరమైన విషాన్ని ఉపయోగించాడు. ఈ విధంగా మోసం,దోపిడీ,హత్యలనుఒకేనేరప్రణాళికలోభాగంగా మార్చుకున్నాడు.

గర్భనిరోధక మాత్ర పేరుతో విషప్రయోగం : సైనైడ్ మోహన్ నేరాల్లో అత్యంత భయానకమైన అంశం మహిళలను విషప్రయోగం ద్వారా హత్య చేయడం. గర్భనిరోధక మాత్ర అని నమ్మించి

ఏపీలో పింఛన్ల పంపిణీకి ఎస్ఈసీ అనుమతి.. కొత్త లబ్ధిదారులకు నో

అమరావతి, అక్టోబర్ 30:(శ్రీచక్ర) స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పెన్షన్ల పంపిణీపై నెలకొన్న సందిగ్ధతకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెరదించింది. ఏపీలో సామాజిక భద్రతా పింఛన్లను పంపిణీ చేసేందుకు ఎస్ఈసీ అనుమతి ఇచ్చింది. ఇప్పటికే ఉన్న లబ్ధిదారులకు మాత్రమే పింఛన్లను పంపిణీ చేయాలని తెలిపింది. కొత్తగా ఎవరినీ పింఛన్ లబ్ధిదారుల జాబితాలో చేర్చడానికి అనుమతి లేదని తేల్చిచెప్పింది. అదేవిధంగా పింఛన్ మొత్తాల్లోనూ ఎలాంటి మార్పులు చేయకూడదని వెల్లడించింది.అధీకృత సిబ్బంది ద్వారానే నగదు ఉపసంహరణ జరగాలని.. వారే పెన్షన్లను పంపిణీ చేయాలని ఎస్ఈసీ ఆదేశించింది. ఏమైనా వయోలేషన్స్ జరిగితే సహించేది లేదని హెచ్చరించింది. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ ముఖ్య కార్యనిర్వహణాధికారి సమర్పించిన ప్రతిపాదనను పరిశీలించిన అనంతరం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

సంపాదకీయం

రాజకీయ మనుగడగా నిత్యావసరాలు

రాజకీయాల్లో ప్రభుత్వాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి రగిలేందుకు పెద్ద పెద్ద సమస్యలో లేదా సిద్ధాంతపరమైన విభేదాలో అవసరం లేదు. సగటు సామాన్యుడి రోజువారీ కిచెన్ బడ్జెట్ తలకిందులైతే చాలు! కడుపు నిండా తినే కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటినప్పుడు, ప్రజల్లో వ్యక్తమయ్యే ఆగ్రహం నేరుగా పాలకపక్షాల గ్రాఫ్‌ను వేగంగా పడదోస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపిన ఎల్ నినో తీవ్రత వల్ల ఏర్పడిన అకాల వర్షాలు, పండగల రద్దీ, వాతావరణ మార్పుల ధాటికి ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోనూ నిత్యావసర సరుకుల ధరలు భగ్గుమంటున్నాయి. ఈ పరిస్థితుల్లో ధరల మంట ప్రజావ్యతిరేకతగా మారకముందే అదుపుచేసేందుకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు రూ.కోట్ల ఆర్థిక భారాన్ని మోసేందుకు సిద్ధపడుతుండటం ఆసక్తికరమైన రాజకీయ సమీకరణగా మారింది.ఏపీలో అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, పెరుగుతున్న ధరల నుంచి సామాన్యుడిని కాపాడేందుకు ప్రత్యేక కౌంటర్లు, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను పూర్తిస్థాయిలో రంగంలోకి దించింది. నెలకు సుమారు రూ. 100 కోట్ల వరకు అదనపు భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ, బహిరంగ మార్కెట్ ధరల కంటే చాలా తక్కువకే నిత్యావసరాలను అందుబాటులోకి తెస్తోంది. రూ.100కే కిలో కందిపప్పు, రూ.125కే లీటర్ పామాయిల్, రూ.25కే గోధుమపిండి అందించడంతో పాటు, ధరణి బ్రాండ్ బియ్యాన్ని ప్రత్యేక వాహనాల ద్వారా అందుబాటులోకి తెస్తూ మార్కెట్ ధరలపై ఒత్తిడి పెంచి అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది.మరోవైపు తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల అసంతృప్తిని చల్లబరిచేందుకు ఏకంగా రేషన్ కార్డుదారులకు ప్రత్యేక నిత్యావసరాల కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టే దిశగా అడుగులు వేస్తోంది. కేవలం బియ్యం మాత్రమే కాకుండా, పప్పు దినుసులు, వంటనూనెలు, గోధుమపిండి, చక్కెర వంటి 6 రకాల నిత్యావసరాలతో కూడిన సబ్సిడీ కిట్లను అందించడం ద్వారా పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు పౌరసరఫరాల శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. బహిరంగ మార్కెట్లో ధరలను విచ్చలవిడిగా పెంచే వ్యాపారుల నిర్బంధ తనిఖీలతో పాటు, ప్రభుత్వం నేరుగా ఈ సబ్సిడీ కిట్లను ఇవ్వడం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజల్లో సానుకూలత తెచ్చుకోవాలని భావిస్తోంది.ఆర్థికంగా తీవ్ర లోటు, రుణభారంతో సతమతమవుతున్నప్పటికీ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియంత్రణకై ఇంత భారీగా నిధులు వెచ్చించడానికి ప్రధాన కారణం ఓటు బ్యాంకు ముప్పు! ఉచిత పథకాలు ఎంత అందజేసినా, మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు పెరిగితే సామాన్యుడి పాకెట్ మనీ ఖాళీ అయిపోతుంది. దీనివల్ల ప్రభుత్వాల సంక్షేమ పథకాల ఇంపాక్ట్ సున్నాగా మారి, హామీలు ఇచ్చారు కానీ పొట్ట నింపడం లేదు అనే నిరసన స్వరం గ్రామాల్లో బలంగా వినిపించే ప్రమాదం ఉందనేది పొలిటికల్ సర్వేల హెచ్చరిక. ఈ నిత్యావసరాల ధరల నియంత్రణ అంశం రెండు ప్రభుత్వాలకు సంజీవనిలా మారనుంది. బహిరంగ మార్కెట్ ధరలపై నిరంతరం నిఘా ఉంచడం, లభ్యత కొరత రాకుండా ముందస్తుగా దిగుమతులు చేసుకోవడం ద్వారా ప్రజాసంతోషాన్ని కాపాడుకోవడమే ఏపీ, తెలంగాణ సీఎంల ప్రధాన అజెండా.జాతీయ, అంతర్జాతీయ వాతావరణ మార్పుల వల్ల ఏర్పడిన నిత్యావసరాల కొరతను కేవలం పరిపాలనా సమస్య గా చూడకుండా, 'రాజకీయ మనుగడ' సమస్యగా భావించి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు భారాన్ని తమ భుజాన వేసుకోవడం రాజకీయంగా అత్యంత వ్యూహాత్మకమైన అడుగుగా భావించవచ్చు. ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక సబ్సిడీ ప్రణాళిక ప్రకారం.. మార్కెట్‌లో కిలో రూ.160 నుంచి రూ. 180 వరకు పలుకుతున్న కందిపప్పును కేవలం రూ. 100 కే అందించనున్నారు. అలాగే లీటరు పామాయిల్‌ను రూ. 125 కే, గోధుమపిండిని కిలో రూ. 25 కే పంపిణీ చేయనున్నారు. వీటితో పాటు క్వాలిటీ బియ్యాన్ని తక్కువ ధరలకే అందించేందుకు ప్రత్యేక మొబైల్ వాహనాలు, రైతు బజార్లను విస్తృతంగా వినియోగించుకోవాలని నిర్ణయించారు. బహిరంగ మార్కెట్‌లో రేట్ల కృత్రిమ కొరతను అరికట్టేందుకు, ఉల్లిపాయల నిల్వలను కూడా నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా అధికారులను సీఎం ఆదేశించారు.ప్రజా పంపిణీ వ్యవస్థ , రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకు ఈ సరుకులను పంపిణీ చేయడం వల్ల రాష్ట్ర ఖజానాపై నెలకు దాదాపు రూ. 100 కోట్ల మేర అదనపు ఆర్థిక భారం పడుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు అంచనా వేశారు. అయితే, ఎంతటి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఎల్ నినో వల్ల పెరిగిన ధరల నుంచి సామాన్యులకు ఊరట కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పేదల కడుపు నింపే విషయంలో సంక్షేమానికి వెనుకాడేది లేదని తేల్చిచెప్పారు.దీపావళి కానుకగా అందుబాటులోకి రానున్న ఈ పథకం ద్వారా రాష్ట్రంలో కోట్లాది మంది కార్డుదారులు , సామాన్య ప్రజలు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఒకవైపు పండుగ సీజన్,మరోవైపు ఎల్‌నినో ప్రభావంతో కూరగాయలు, దినుసుల ధరలు మండిపోతున్న తరుణంలో చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం మధ్యతరగతి గృహిణులకు ఎనలేని ఊరటనిస్తోంది. ప్రభుత్వం సకాలంలో స్పందించి చౌక ధరల సరుకులను రేషన్ డిపోల వేదికగా అందుబాటులోకి తేవడంపై పబ్లిక్ సర్కిల్స్‌లో హర్షం వ్యక్తమవుతోంది.

పెళ్లి పేరుతో పరిచయం.. నమ్మించి హత్యలు!

మెదటిపేజీ తరువాయి...

పొటాషియం సైనైడ్‌ను బాధితులకు ఇచ్చేవాడని దర్యాప్తు వివరాలు వెల్లడించాయి. బస్టాండ్ల సమీపంలోని పబ్లిక్ టాయిలెట్ల వద్ద ఈ దారుణాలకు పాల్పడేవాడని కేసు వివరాలు పేర్కొన్నాయి. విషప్రయోగం తర్వాత మహిళలు మరణించగానే, వారి నగలు, నగదును తీసుకుని అక్కడి నుంచి తప్పించుకునేవాడు. మైసూరు, మడికేరి, హాసన్, బెంగళూరు తదితర ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. బాధితులమరణాలను తొలుత వేర్వేరు ఆత్మహత్యలుగా భావించడంతో, ఒకే వ్యక్తి వెనుక ఇంతటినేరపరంపరఉందనేవిషయంవెంటనే బయటపడలేదు.

ఒక అదృశ్యం కేసు.. నేరాల గుట్టు రట్టు : 2009లో అనిత అనే 22 ఏళ్ల యువతి అదృశ్యమైన ఘటన ఈ కేసుల దర్యాప్తులో కీలక మలుపుగా మారింది. ఆమె అదృశ్యానికి సంబంధించిన దర్యాప్తులో ఫోన్ కాల్ వివరాలను పరిశీలించిన పోలీసులు మోహన్ కుమార్‌పై దృష్టి సారించారు. సాంకేతిక ఆధారాలు, విచారణతో అతడి కదలికలపై సమాచారం సేకరించారు. 2009 అక్టోబర్ 21న మంగళూరు సమీపంలోని దేరళకట్టె ప్రాంతంలో అతడిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు కేసు వివరాలు పేర్కొంటున్నాయి. అతడి వద్ద సైనైడ్ ప్యాకెట్లు, నకిలీ గుర్తింపు కార్డులు, పెద్ద సంఖ్యలో సిమ్ కార్డులు, బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టిన రసీదులు లభించినట్లు దర్యాప్తు నివేదికల్లో వెల్లడైంది. ఈ ఆధారాలు అతడి నేరాల స్వరూపాన్ని గుర్తించడంలో కీలక పాత్ర పోషించాయి.ఒక అదృశ్యం కేసుతో ప్రారంభమైన దర్యాప్తు, అనేక ప్రాంతాల్లోనమోదైన అనుమానాస్పదమరణాలమధ్యసంబంధాలను వెలికితీ సింది. వేర్వేరు ఘటనల వెనుక ఒకే నిందితుడు ఉన్నాడనే విషయం బయటప డటంతో పోలీసుల విచారణ మరింత విస్తరించింది.

20 మంది మహిళల హత్యలు..: వరుసగా కేసులుపోలీసుల దర్యాప్తులో మోహన్ కుమార్‌పై కర్ణాటకతో పాటు కేరళ, తమిళనాడు ప్రాంతాలకు సంబంధించిన హత్య ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. మొత్తం 20 మంది మహిళల హత్యలకు సంబంధించి కేసులు నమోదయ్యాయి. వివాహం పేరుతో మహిళలను నమ్మించడం, వారిని ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లడం, ఆభరణాలు దోచుకోవడం, విషప్రయోగం చేయడం వంటి అంశాలు ఆయా కేసుల విచారణ లో ప్రాధాన్యంసంతరించుకున్నాయి.ఈ కేసులన్నీ ఒకేసారి ముగియలేదు. వేర్వేరు ఘటనలు, వేర్వేరు ప్రాంతాల్లో నమోదైన కేసులు కావడంతో న్యాయ పరమైన విచారణలు దశలవారీగా కొనసాగాయి. 2013 నుంచి 2020 మధ్య20 హత్య కేసుల్లో అతడు దోషిగా తేలినట్లు అందుబాటులో ఉన్న కేసు వివరాలు పేర్కొంటున్నాయి.

మరణశిక్షల నుంచి జీవిత ఖైదు వరకు: ఈ కేసుల్లో మోహన్ కుమార్‌కువివిధ న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించాయి. ఐదు కేసుల్లో విధించినమరణశిక్షలుఅనంతరంజీవిత ఖైదుగా మారినట్లు కేసు వివరాలు వెల్లడిస్తున్నాయి. ఇతర కేసుల్లోనూ జీవిత ఖైదు శిక్షలు విధించబడ్డాయి.అయితేప్రతికేసులోవిధించిన శిక్ష, అప్పీళ్లలో వచ్చిన మార్పులు, శిక్షల అమలు స్థితి వేర్వేరుగా ఉండవచ్చు.

సమాజానికి గట్టి హెచ్చరిక: సైనైడ్ మోహన్ ఉదంతం సమాజానికి అనేక హెచ్చరికలు ఇస్తోంది. పెళ్లి సంబంధాల విషయంలో పరిచయమైన వ్యక్తి చెప్పే మాటలకే పూర్తిగా నమ్మకం ఉంచకుండా, అతడి వ్యక్తిగత వివరాలు, కుటుంబ నేపథ్యం, ఉద్యోగం, గుర్తింపు పత్రాలను సాధ్యమైనంతవరకు స్వతంత్రంగా ధ్రువీకరించుకోవాలి. ముఖ్యంగా తొందరగా పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయడం, ఒంటరిగా ఇతర ప్రాంతాలకు రావాలని కోరడం, నగలు లేదా నగదును అప్పగించాలని చెప్పడం వంటి అనుమానాస్పద ప్రవర్తన ను నిర్లక్ష్యం చేయకూడదు. ఆన్‌లైన్ వివాహ వేదికలు, సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయమైన వ్యక్తుల విషయంలోనూ అప్రమత్తత అవసరం. అనుమా నం కలిగితే కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం, ప్రయాణ వివరాలను పంచుకోవడం, అవసరమైతే పోలీసుల సహాయం తీసుకోవడం మంచిది.

ముగింపు : పెళ్లి అనే పవిత్ర బంధాన్ని నేరాలకు ముసుగుగా మార్చుకున్న సైనైడ్ మోహన్ ఉదంతం నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని ఎంతటి ఘోరాలకు పాల్పడవచ్చో చూపించిన భయానక ఉదాహరణ. జీవిత భాగస్వామి కోసం ఎదురుచూసిన మహిళల ఆశలను ఆసరాగా చేసుకుని సాగిన ఈ నేర పరంపర, నేరస్థుడి క్రూరత్వాన్ని మాత్రమే కాకుండా వ్యక్తిగత భద్రతపై అప్రమత్తత ఎంత అవసరమో కూడా గుర్తుచేస్తోంది. పరిచయం ఎంత మధురంగా ఉన్నా, నమ్మకం ఎంత బలంగా ఏర్పడినా.. భద్రత విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి.

కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రైవేటు స్థలాలపై అక్రమాల కబ్జా

నకిలీ డాక్యుమెంట్లతో భూదందాలకు యత్నమా?
ముఠాగా ఏర్పడి స్థలాల ఆక్రమణకు పాల్పడుతున్నారంటున్న బాధితులు
పోలీసుల సహకారంపైనా అనుమానాలు.. అడ్డుకట్ట వేయకుంటే ప్రభుత్వానికే చెడ్డపేరు!

(శ్రీచక్ర న్యూస్ ప్రత్యేక కథనం)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కర్నూలులో ప్రైవేటు స్థలాల ఆక్రమణలకు సంబంధించి వస్తున్న ఆరోపణలుచర్చనీయాంశంగా మారుతున్నాయి.విలువైన భూములను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు ముఠాలుగా ఏర్పడి, నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలు, వివాదాస్పద డాక్యుమెంట్లను సృష్టిస్తూ స్థలాలను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు బాధితుల నుంచి వినిపిస్తున్నాయి. స్థలాలను చట్టబద్ధంగా కొనుగోలు చేసినవారిని భయభ్రాంతులకు గురిచేయడం, ప్రశ్నించిన వారిపై దాడులకు ప్రయత్నించడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నా యని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణజరిపివాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.×32 మందికొనుగోలుదారుల స్థలాలపై వివాదం!కర్నూలు?కోడుమూరు రోడ్డులోని రిలయన్స్ సూపర్ మార్కెట్ సమీపంలో సర్వేనంబర్ 292లో సుమారు3.95ఎకరాల విస్తీర్ణంలోఉన్న వెంచర్‌లో 32 మంది ప్లాట్లు కొనుగోలు చేసినట్లుఅందుబాటులోఉన్నపత్రికాకథనంలోపేర్కొన్నారు.తమకష్టార్జితంతోప్లాట్లు కొనుగోలు చేసినప్పటికీ,ఇప్పుడు ఆస్థలాలవిషయంలోవివాదాలుతలెత్తడంతోయజమానులుఆందోళన చెందుతున్నారు. తమకుసంబంధించిన భూములపైఇతరులుహక్కులు కల్పించుకునేందుకు ప్రయత్నిస్తు న్నారని, తమ ఆస్తులనుకాపాడుకోవడానికిఅధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని బాధితులు వాపోతున్నారు.

నకిలీ డాక్యుమెంట్లతో భూదందాలా?: ప్రైవేటు స్థలాల ఆక్రమణ వ్యవహారాల్లో నకిలీ పత్రాలు కీలకంగా మారుతున్నాయనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. అసలు యజమానుల హక్కులను దెబ్బతీసేలా పత్రాలు సృష్టించడం, వివాదాస్పద రిజిస్ట్రేషన్ల ఆధారంగా స్థలాలపై హక్కులు ఉన్నట్లు చూపించడం వంటి అక్రమాలు జరుగుతున్నాయని బాధితులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఏదైనా రిజిస్ట్రేషన్ పత్రం నకిలీదా? స్థలంపై ఎవరి హక్కులు చట్టబద్ధమైనవి? అనే విషయాలను సంబంధిత రిజిస్ట్రేషన్ రికార్డులు, రెవెన్యూ పత్రాలు, న్యాయస్థానమే నిర్ధారించింది. ఈ అంశంపై అధికారులు సమగ్ర విచారణ జరిపితేనే వాస్తవాలు బయటపడే అవకాశం ఉంది.

ముఠాగా ఏర్పడి బెదిరింపులకు పాల్పడుతున్నారా?: కొంతమంది వ్యక్తులు ఒక బృందంగా ఏర్పడి ప్రైవేటు స్థలాలపై కన్నేస్తున్నారని, స్థల యజమానులు అడ్డుకుంటే వారిని బెదిరించడం, ఘర్షణలకు దిగడం, దాడులకు ప్రయత్నించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థలాల యజమానులు తమ ఆస్తులను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తే వారినే ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత స్థలం వద్ద ఏర్పాటు చేసిన కంచె, కాంపౌండ్ వాల్ విషయంలోనూ వివాదం తలెత్తింది. సుమారు 50 మందిని తీసుకొచ్చి తమపై దాడికి ప్రయత్నించారని బాధితులు ఆరోపించారు. ఈ ఘటనకు సంబంధించి ఎవరు పాల్గొన్నారు? ఘర్షణకు దారితీసిన పరిస్థితులు ఏమిటి? అనే అంశాలపై పోలీసుల విచారణజర పకుండా సంబధిత పోలీసులు ప్లాట్స్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

కోర్టు ఆదేశాలున్నా రక్షణ లేదా?: స్థలానికి సంబంధించిన వివాదంలో బాధితులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, ఇంజక్షన్ ఆర్డర్ మంజూరైనట్లు ప్లాట్స్ యజమానులు పేర్కొన్నారు. న్యాయస్థానం ఆదేశాలు ఉన్న సందర్భంలో వాటి పరిధి, అమలు స్థితి, సంబంధిత పక్షాల ప్రవర్తనను అధికారులు పరిశీలించాలి. కోర్టు ఉత్తర్వులను ఎవరైనా ఉల్లంఘించినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుంది. న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పటికీ తమ స్థలాలకు రక్షణ లేదనే భావన బాధితుల్లో ఏర్పడితే అది వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. అందువల్ల స్థల వివాదాలను రాజకీయ కోణంలో కాకుండా, చట్టపరమైన ఆధారాలతో పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

పోలీసుల సహకారంపైనా అనుమానాలు!: ఈ వ్యవహారంలో పోలీసుల పాత్రపైనా బాధితులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాల్సిన అధికారులు, తమ ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకోకుండా తమ పై కేసులు పెట్టడంపై బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఆక్రమణదారులకు పోలీసుల నుంచి సహకారం అందుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విధి నిర్వహణలో ఎవరైనా పక్షపాతంగా వ్యవహరించినట్లు తేలితే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే ప్రమాదం!: కూటమి ప్రభుత్వం ప్రజలకు భద్రత కల్పించడం, చట్టపాలనను అమలు చేయడం, సామాన్యుల ఆస్తులను కాపాడటం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. అధికార పార్టీకి చెందిన వారైనా, ఇతర రాజకీయ పార్టీలకు చెందినవారైనా, రాజకీయ సంబంధాలు ఉన్నవారైనా చట్టాన్ని ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయితే చర్యలు తీసుకోవాలి. రాజకీయ పలుకుబడిని అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ప్రజల్లోకి వెళితే ప్రభుత్వ ప్రతిష్ఠకు నష్టం కలిగే అవకాశం ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు స్థలాల ఆక్రమణలపై వస్తున్న ఆరోపణలను ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తేలికగా తీసుకోకూడదని వారు కోరుతున్నారు. ఫిర్యాదులను పరిశీలించి, బాధితులకు రక్షణ కల్పించి, నకిలీ పత్రాల వ్యవహారాలపై నిష్పక్షపాత విచారణ జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

జిల్లా యంత్రాంగం స్పందించాల్సిన సమయం!: కర్నూలులో ప్రైవేటు స్థలాల వివాదాలపై రెవెన్యూ, రిజిస్ట్రేషన్, పోలీసు శాఖలు సమన్వయంతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. సంబంధిత భూముల రికార్డులను పరిశీలించి, రిజిస్ట్రేషన్ పత్రాల ప్రామాణికతను నిర్ధారించాలి. కోర్టు ఆదేశాల అమలుపై స్పష్టత ఇవ్వాలి. ఆక్రమణలు, బెదిరింపులు లేదా దాడులకు సంబంధించిన ఆరోపణలు ఆధారాలతో నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ప్రజల డిమాండ్ ఒక్కటే ? రాజకీయాలకు అతీతంగా విచారణ జరగాలి.. ప్రైవేటు ఆస్తులకు రక్షణ కల్పించాలి.. బాధితులకు న్యాయం చేయాలి!

నంద్యాల జిల్లాలో కరువు పరిస్థితుల పరిశీలనకు కేంద్ర బృందం పర్యటన : జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా

నంద్యాల, అక్టోబర్ 30 (శ్రీచక్ర): జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంట నష్టాలు, వ్యవసాయ పరిస్థితులను అంచనా వేసేందుకు కేంద్ర బృందం నవంబర్ 3వ తేదీన నంద్యాల జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డి ఆర్ ఓ రాము నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లుతో కలిసి నంద్యాల జిల్లాలో కరువు పరిస్థితుల పరిశీలన నిమిత్తం కేంద్ర బృందం పర్యటన పై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర బృందం బ్రాహ్మణ కొట్కూరు ప్రాంతంలో మొక్కజొన్న, కంది పంటలను పరిశీలించి, పంటల ప్రస్తుత పరిస్థితి, వర్షాభావ ప్రభావం, రైతులకు కలిగిన నష్టాలను కేంద్ర బృందం అంచనా వేయనుందనీ అన్నారు. అనంతరం నందికొట్కూరు ప్రాంతంలో పర్యటించి పంటల పరిస్థితిని పరిశీలించడంతో పాటు స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోనున్నారని తెలిపారు. అనంతరం, సంబంధిత అధికారులు పాములపాడు మండలంలోని కృష్ణారావుపేట, ఎర్రగూడూరు, రుద్రవరం గ్రామాల్లో పంట నష్టానికి గురైన వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, పంటల పరిస్థితిని పరిశీలిస్తారు . అలాగే ఆత్మకూరులో ఏర్పాటు చేసిన కరువు పరిస్థితులకు సంబంధించిన ఛాయాచిత్ర ప్రదర్శనను సందర్శిస్తారు. ఈ పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కేంద్ర బృందానికి అవసరమైన సమాచారాన్ని సమగ్రంగా అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులతో కేంద్ర బృందం జరిపే సమావేశాలు, పంటల పరిస్థితి, క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలకు సంబంధించిన వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని అన్నారు. కేంద్ర బృందానికి పంటల పరిస్థితి, కరువు తీవ్రత, రైతుల ఇబ్బందులను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వివరించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.

20వ వార్డులో వైసీపీ అభ్యర్థి జి. సునీత విస్తృత ప్రచారం

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించండి

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: జి. సునీత

కర్నూలు, అక్టోబర్ 30 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని 20వ వార్డులో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ అభ్యర్థి జి. సునీత, ఎస్.వి. విజయ మనోహర్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ ఎన్నికల్లో తమకు మద్దతు తెలపాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జి. సునీత మాట్లాడుతూ.. తనకు కార్పొరేటర్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్.వి. మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 20వ వార్డులో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, సీసీ రోడ్లు, పార్కుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రతి ఇంటిలోని సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తానని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని, ప్రజల ఆదరాభిమానాలతో తనను గెలిపించాలని జి. సునీత కోరారు

19వ వార్డు ప్రజల ఆశీర్వాదంతో గెలిచి పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తి చేస్తా

టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి షేక్ జకీయా అక్సారి

కర్నూలు, అక్టోబర్ 30 (శ్రీచక్ర): కర్నూలు నగరం 19వ వార్డు ప్రజల ఆశీర్వాదంతో కార్పొరేటర్‌గా విజయం సాధించి, వార్డులో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి షేక్ జకీయా అక్సారి తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మరోసారి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్‌కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు యువత కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను తీసుకొస్తూ పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి టీజీ భరత్ ప్రత్యేక చొరవతో కర్నూలు జిల్లాకు పరిశ్రమలు తీసుకొస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, రాయలసీమ ప్రగతి, కర్నూలు నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు కూటమి అభ్యర్థులకు అండగా నిలవాలని కోరారు. 19వ వార్డుతో పాటు నగర ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థులను, కూటమి మేయర్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

29వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తాం:టీడీపీ వార్డు ఇన్‌చార్జ్ స్వామిరెడ్డి

కర్నూలు, అక్టోబర్ 30 (శ్రీచక్ర): 29వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని టీడీపీ వార్డు ఇన్‌చార్జ్ స్వామిరెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆరో రోజు 29వ వార్డులోని పలు వీధులు, సందుల్లో పర్యటించి ప్రజలను కలుసుకు న్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా స్వామిరెడ్డి మాట్లాడుతూ.. వార్డులో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి జక్కుల రామణమ్మను సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అదేవిధంగా మేయర్ అభ్యర్థితో పాటు కూటమి అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి తమ మద్దతు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూటమి విజయంపై ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు, స్థానిక ప్రజలు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో పొరపాట్లకు తావివ్వొద్దు

ప్రతి దశలో పూర్తి అప్రమత్తతతో బాధ్యతలు నిర్వర్తించాలి

బ్యాలెట్ బాక్సుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

ఎన్నికల సిబ్బందికి దిశానిర్దేశం చేసిన నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు, అక్టోబర్ 30 (శ్రీచక్ర): కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది ప్రతి దశలో పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని, విధుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. శుక్రవారం నగర శివారులోని అథెనా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం, స్వీకరణ కేంద్రం, బ్యాలెట్ బాక్సుల భద్రత గదులు, ఓట్ల లెక్కింపు హాళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఆయా కేంద్రాల పనితీరు, విధుల నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎన్నికల విధులపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశం అత్యంత కీలకమని తెలిపారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ సమయంలో సంబంధిత జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, సామగ్రికి సంబంధించిన ప్రతి వివరాన్ని తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యానికి అవకాశం లేకుండా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సుల తరలింపు, భద్రపరిచే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్దేశించిన నిబంధనలు, విధివిధానాలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. ఎన్నికల విధులకు నియమితులైన అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో సమిష్టిగా పనిచేసి కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, ఎస్‌ఈ రమణమూర్తి, మేనేజర్ జునైద్, కార్యదర్శి నాగరాజు, డీసీపీ శబ్బం శాస్త్రి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డీఈఈలు పవన్ కుమార్ రెడ్డి, కృష్ణలత, హేమలత తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న చంద్రబాబు

ప్రభుత్వంX36వ వార్డులో డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు ప్రచారం

కర్నూలు, అక్టోబర్ 30 (శ్రీచక్ర): కర్నూలు నగరంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా 36వ వార్డులో టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి వడుగూరి శైలజతో పాటు కూటమి కార్పొరేటర్ అభ్యర్థులు, మేయర్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలను తీసుకొస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. నగర అభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.×45వ వార్డులో కడమంచి మహాలక్ష్మికి మద్దతుగా ఇంటింటి ప్రచారంకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పరుగులు పెడుతున్నాయని టీడీపీ నాయకుడు రామారావు అన్నారు. కర్నూలు నగరంలోని 45వ వార్డులో కూటమి కార్పొరేటర్ అభ్యర్థి కడమంచి మహాలక్ష్మిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం చివరి రోజున ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ 45వ వార్డులోని చింతలముని నగర్‌కు సంబంధించి సుమారు 100 ఎకరాల భూమి 22-ఏ నిషేధిత జాబితాలో ఉండటంతో అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించడం ద్వారా సుమారు 500 కుటుంబాలకు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.

బేడబుడగ జంగం కులానికి ప్రాధాన్యత కల్పించినందుకు కృతజ్ఞతలు: 45వ వార్డు జనరల్ స్థానమైనప్పటికీ వెనుకబడిన బేడబుడగ జంగం సామాజిక వర్గానికి కార్పొరేటర్ అభ్యర్థిగా అవకాశం కల్పించడం పట్ల ఆ సామాజిక వర్గ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తమ వర్గానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి అభ్యర్థి కడమంచి మహాలక్ష్మికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

45వ వార్డు అభివృద్ధికి కూటమి అభ్యర్థి కడమంచి మహాలక్ష్మికి మద్దతు

100 ఎకరాల భూమిని 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి 500 కుటుంబాలకు మేలు చేశాం

కర్నూలు, అక్టోబర్ 30 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని 45వ వార్డులో కూటమి కార్పొరేటర్ అభ్యర్థి కడమంచి మహాలక్ష్మికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చివరి రోజున టీడీపీ నాయకుడు రామారావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగవంతమయ్యాయని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు. 45వ వార్డులోని చింతల ముని నగర్‌కు చెందిన సుమారు 100 ఎకరాల భూమి 22-ఏ నిషేధిత జాబితాలోఉండటంతో దాదాపు 500 కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించడంతో ఆయా కుటుంబాలకు న్యాయం జరిగిందనిపేర్కొన్నారు. ప్రజలసమస్యలను గుర్తించి పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

బేడబుడగ జంగం సామాజిక వర్గానికి అవకాశం కల్పించడంపై హర్షం 45వ వార్డు జనరల్ స్థానం అయినప్పటికీ వెనుకబడిన బేడబుడగ జంగం సామాజిక వర్గానికి కార్పొరేటర్ అభ్యర్థిగా అవకాశం కల్పించడం పట్ల స్థానిక నాయకులు హర్షంవ్యక్తంచేశారు. తమ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థికడమంచిమహాలక్ష్మిప్రచారంలో పాల్గొని తమ మద్దతు తెలియజేశారు.

కూటమితోనే నగర అభివృద్ధి సాధ్యం: మంత్రి టీజీ భరత్

జోహరాపురంలో మంత్రికి ఘన స్వాగతం.. కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం

కర్నూలు, అక్టోబర్ 30 (శ్రీచక్ర): కూటమి ప్రభుత్వంతోనే కర్నూలు నగర సమగ్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కర్నూలు నగరంలోని జోహరాపురంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. చైతన్య రథంపై జోహరాపురం అంతటా పర్యటిస్తూ ప్రజలకు అభివాదం చేసిన మంత్రి, కర్నూలు మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూషతో పాటు 22వ వార్డు బీజేపీ అభ్యర్థి భువనా రెడ్డి, 23వ వార్డు టీడీపీ అభ్యర్థి ఆనంద్ బాబుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. కర్నూలు నగర ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, ఆ ఆకాంక్షలను నెరవేర్చే సత్తా కూటమి ప్రభుత్వానికే ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో ప్రజల నుంచి కూటమికి విశేష స్పందన లభిస్తోందని, జోహరాపురం ప్రాంతంలోని స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు. 23వ వార్డు టీడీపీ అభ్యర్థి ఆనంద్ బాబు తన దృష్టికి తీసుకొచ్చిన పట్టాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి భరోసా ఇచ్చారు. అంతకుముందు మంత్రి టీజీ భరత్ 58వ వార్డులో జనసేన కార్పొరేటర్ అభ్యర్థి కిరణ్మయికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయా ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ప్రచారంలో పాల్గొన్నారు.

కర్నూలు నగర అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించండి: మంత్రి టీజీ భరత్

వైసీపీకి మళ్లీ అవకాశం ఇవ్వాల్సిన అవసరం లేదు..

అభివృద్ధికి అడ్డుపడటం తప్ప చేసేదేమీ లేదు

కర్నూలు, అక్టోబర్ 30 (శ్రీచక్ర): నగర సమగ్ర అభివృద్ధి కోసం రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కర్నూలు నగరంలోని బీక్యాంప్ గర్ల్స్ హైస్కూల్ గ్రౌండ్‌లో వాకర్స్‌తో ఆయన సమావేశమై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీలోని సంస్కృతి పార్కులో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డితో కలిసి స్థానికులతో మాట్లాడి కూటమి అభ్యర్థులకు మద్దతు కోరారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు కర్నూలు నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా ముందుకు సాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. కర్నూలు మేయర్ అభ్యర్థి బొల్లెద్దుల విజయ ప్రత్యూషను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, అలాగే కూటమి కార్పొరేటర్ అభ్యర్థులకు కూడా తమ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని మంత్రి విమర్శించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి కేవలం 11 అసెంబ్లీ స్థానాలు మాత్రమే ఇచ్చి తమ తీర్పును స్పష్టంగా వెల్లడించారని గుర్తు చేశారు. అయినప్పటికీ మళ్లీ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి అభివృద్ధి చేస్తామని వైసీపీ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ అభ్యర్థులకు మరోసారి అవకాశం ఇచ్చినా నగరానికి ఎలాంటి ప్రయోజనం ఉండదని, అభివృద్ధికి అడ్డుపడటం తప్ప వారు చేసేదేమీ లేదని విమర్శించారు. ప్రజలు గత పాలనను, ప్రస్తుత ప్రభుత్వ పాలనను బేరీజు వేసుకుని నగర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కర్నూలును అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలని మంత్రి టీజీ భరత్ కోరారు.

చనుగొండ్లలో ముగిసిన టీటీడీ ధార్మిక కార్యక్రమాలు

గోపూజ, కుంకుమార్చనతో ఆధ్యాత్మిక వేడుకలకు ముగింపు

చనుగొండ్ల, అక్టోబర్ 30 (శ్రీచక్ర): గూడూరు మండలం చనుగొండ్ల గ్రామంలోని శ్రీ మారెమ్మ దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ముగిశాయి. చివరి రోజు గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. మూడు రోజులపాటు నిర్వహించిన శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. డి. జగదీశ్ ఆధ్యాత్మిక అంశాలపై చేసిన ప్రవచనాలతో భక్తులకు ధర్మం, భక్తి, ఆధ్యాత్మిక విలువలపై అవగాహన కల్పించారు. స్థానిక భజన మండలి సభ్యులు నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి పాల్గొన్నారు. స్థానిక భజన మండలి సభ్యులు నారాయణ, కోటేశ్వరయ్య, నాగేశ్వరయ్య, చిన్న మాదన్న, సురేశ్, చిన్న గోకారమయ్య, సూర్యనారాయణ, నడిపి బడేషా, గోవిందు, సమాదయ్య, కృష్ణమూర్తి, వెంకటరాముడు, మాధవస్వామి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నాలుగు రోజులపాటు కొనసాగిన ఈ ధార్మిక కార్యక్రమాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయని, భక్తుల్లో భక్తిభావాన్ని పెంపొందించాయని నిర్వాహకులు తెలిపారు.

ఎంపీటీసీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా నెల్లూరు మోహన్ రెడ్డి విస్తృత ప్రచారం..,

ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్న ఓటర్లు,టీడీపీ శ్రేణులు..,

కోట,అక్టోబర్ 30 (శ్రీ చక్ర):కోట మండలం నెల్లూరుపల్లి?కొత్తపాలెం పంచాయతీ సెగ్మెంట్‌లో ఎంపీటీసీ అభ్యర్థి కట్టా హారిక, జెడ్పిటిసి తిరుమూరు వజ్రమ్మ గెలుపే లక్ష్యంగా టీడీపీ నాయకుడు నెల్లూరు మోహన్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తూ ఓటర్లను కలుసుకుని,అభ్యర్థికి మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ఓటర్లు,స్థానిక ప్రజలు ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటూ టీడీపీ శ్రేణులకు మద్దతు తెలిపారు.ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొనగా,నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ యానాటి నారాయణ,హరిప్రసాద్ రెడ్డి,టీడీపీ యువ నాయకులు ఎమ్.మణి తదితర టీడీపీ నాయకులు,కార్యకర్తలు,స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

గాలి ప్రవీణమ్మ గెలుపే లక్ష్యంగా వైసీపీ నాయకుల ముమ్మర ప్రచారం..,

ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన..,

కోట,అక్టోబర్ 30 (శ్రీ చక్ర): మండలంలోని నెల్లూరుపల్లి?కొత్తపాలెం పంచాయతీ పరిధిలో వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి గాలి. ప్రవీణమ్మ గెలుపే లక్ష్యంగా వైసీపీ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. వైసీపీ యువ నాయకులు నేదురుమల్లి హరీష్ చంద్రారెడ్డి, సోనికా రెడ్డి దంపతులు, సీనియర్ వైసీపీ నాయకులు నేదురుమల్లి ప్రసేన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి స్థానిక ప్రజలను కలుస్తూ,వైసీపీ అభ్యర్థి గాలి. ప్రవీణమ్మకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ప్రవీణమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.ప్రజల మద్దతు కూడగట్టేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంల[illegible] పలువురు వైసీ[illegible] నాయకులు,కార్యకర్తలు,స్థా[illegible] ప్రజలు పాల్గొ[illegible] అభ్యర్థి గెలు[illegible] కోసం కృషి చేస్తున్నారు.

కర్లపూడిలో వైసీపీ ఎన్నికల ప్రచార హోరు!

ఎంపీటీసీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ఇంటింటికీ ప్రచారం..,

ఓటర్లను కలుస్తూ మద్దతు కోరిన వైసీపీ సీనియర్ నాయకులు..,

కోట,అక్టోబర్ 30 (శ్రీ చక్ర): సిద్ధవరం సెగ్మెంట్ పరిధిలోని కర్లపూడి పంచాయతీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఎంపీటీసీ అభ్యర్థి రాయపు సుధీర్ విజయమే లక్ష్యంగా వైసీపీ సీనియర్ నాయకులు గ్రామంలో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను కలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమవుతూ తమ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలిపి గెలిపించాలని అభ్యర్థించారు. వైసీపీ సీనియర్ నాయకులు సన్నారెడ్డి చెంచు రాఘవరెడ్డి, దువ్వూరు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామస్థులతో మాట్లాడి, ఎంపీటీసీ ఎన్నికల్లో తమ అభ్యర్థికి ఓటు వేసి విజయాన్ని అందించాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో కర్లపూడి పంచాయతీలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలను నేరుగా కలుసుకుంటూ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఓటర్ల మద్దతు కూడగట్టేందుకు నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సన్నారెడ్డి భాస్కర్ రెడ్డి ఎంపీటీసీ అభ్యర్థి రాయిపు సుధీర్, దువ్వూరు నరేష్ రెడ్డి, దువ్వూరు చెంచు కృష్ణారెడ్డి, వైసీపీ ప్రధాన కార్యదర్శి పాముల సురేంద్ర, ఈదురు ప్రసాద్, నవకోటి ప్రసాద్, దామవరపు శరవణ, ఇంగిలాల సోమశేఖర్, పోతుగుంట హరిబాబు, కర్లపూడి రమణయ్య, రాయపు ప్రసన్నకుమార్, రాయపు సునీల్, తిరుమూరు కోటేశ్వరరావు, రాయపు మురళి, భారీ సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

దుకాణాలపై విజిలెన్స్ అధికారుల కొరడా!బస్తాల బరువుల్లో భారీ వ్యత్యాసాలు గుర్తింపు..,

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు : విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ నరసింహారావు..,

కోట,అక్టోబర్ 30 (శ్రీ చక్ర): బియ్యం విక్రయాల్లో అధిక ధరలు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కోట పట్టణంలోని బియ్యం దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో బియ్యం బస్తాల బరువుల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కోట పట్టణంలోని ఓ బియ్యం దుకాణంలో తనిఖీలు చేపట్టగా 26 కిలోలు ఉండాల్సిన ఓ రకం బస్తాలో 23 కిలోలు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. మరో రకం బస్తాలో 26 కిలోలకు బదులుగా 25 కిలోల బియ్యం ఉన్నట్లు తేల్చారు. ఈ బరువు వ్యత్యాసాలపై సంబంధిత దుకాణదారులకు రుసుము విధిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విజిలెన్స్ అధికారులు తనిఖీలకు వస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న పలు బియ్యం దుకాణాల నిర్వాహకులు కోట, విద్యానగర్ లలో ముందుగానే దుకాణాలను మూసి వేయడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరసింహారావు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో కూడా పలు బియ్యం దుకాణాల్లో తనిఖీలు నిర్వహించామని, కొన్ని బస్తాల్లో బరువు తేడాలు గుర్తించి కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. బియ్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి రావడంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే వ్యాపారులు బియ్యాన్ని విక్రయించాలని స్పష్టం చేశారు. ఇష్టానుసారంగా అధిక ధరలు వసూలు చేస్తూ వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన రేట్లును పరిశీలిస్తే బి పి టి-3291సోనా మసూరి-కేజీ 66 రూ, బి పి టి 5204 సాంబా కేజీ 66 రూ,కే ఎన్ ఎమ్ 66,హెచ్ ఎమ్ టి 76,ఆర్ ఎన్ ఆర్ 76,జై శ్రీరామ్ 82,ఎమ్ టి యు సాధారణ రకం కేజీ 47 రూపాయలు చొప్పున నిర్ధారించడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరసింహారావు, డీసీడీఓ కృష్ణారావు, సూపరింటెండెంట్ శాంతిభూషణ్ రెడ్డి,తదితర అధికారులు పాల్గొన్నారు.

బత్తలవల్లంలో శ్రీ చల్లాతమ్మ అమ్మవారిని దర్శించుకున్న టీడీపీ నాయకుడు ఓరందల నాగరాజు యాదవ్

వరదయ్యపాలెం, అక్టోబర్ 30(శ్రీ చక్ర) నాలుగు గ్రామాల నాయకులతో కలిసి ప్రచారానికి శ్రీకారం.. ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి వరదయ్యపాలెం: బత్తలవల్లం పంచాయతీలో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి ఓరందల నాగరాజు యాదవ్ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామదేవత శ్రీ చల్లాతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు నాలుగు గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు, గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం టీడీపీ బలోపేతమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా ప్రారంభించారు. బత్తలవల్లం పంచాయతీ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ, ఓరందల నాగరాజు యాదవ్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రచారంలో యువత, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటుండటంతో గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది. మండల స్థాయి టీడీపీ నాయకులంతా ఏకతాటిపైకి వచ్చి నాగరాజు యాదవ్‌కు మద్దతు తెలుపుతున్నారు. నాలుగు గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం లక్ష్యంగా ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచనతో ప్రజల్లోకి వెళ్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓరందల నాగరాజు యాదవ్‌కు తమ అమూల్యమైన ఓటును వేసి, సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. టీడీపీ శ్రేణులు సమన్వయంతో ప్రచారాన్ని ఉధృతం చేస్తూ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

చిన్నకుడాల, రామట్లపల్లెలో సరళ దేవికి మద్దతుగా జోరు ప్రచారం

లింగాల, అక్టోబర్ 30:లింగాల మండలంలో కూటమి బలపర్చిన జడ్పీటీసీ అభ్యర్థి విజయం కోసం కూటమి నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి సతీమణి, కూటమి జడ్పీటీసీ అభ్యర్థి యమ్మనూరు సరళ దేవి గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం చిన్నకుడాల, రామట్లపల్లె గ్రామాలలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ ప్రచార కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ, లింగాల సింగిల్ విండో చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి, చిన్నకూడల "ఎంపీటీసీ లోమాడ స్నేహ' మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నాయకులు గ్రామంలోని ప్రతీ ఇంటికీ తిరిగి ప్రజలను నేరుగా కలిశారు. కూటమి అభ్యర్థి యమ్మనూరు సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సహకారంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

తిమ్మనాయుడుపాలెంలో టీడీపీ ఎన్నికల ప్రచార జోరు..,

ఎంపీటీసీ అభ్యర్థి పలగాటి జితేందర్ రెడ్డిని గెలిపించాలని కూటమి నాయకుల పిలుపు..,

కోట, అక్టోబర్ 30 (శ్రీ చక్ర): కొక్కుపాడు సెగ్మెంట్ పరిధిలోని తిమ్మనాయుడుపాలెం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోట మండల రైతు అధ్యక్షుడు మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొక్కుపాడు సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థి పలగాటి జితేందర్ రెడ్డి, జడ్పిటిసి తిరుమూరు. వజ్రమ్మ లకు మద్దతుగా నాయకులు ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న టీడీపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామంలోని ప్రజలను నేరుగా కలుసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. టీడీపీ ఎంపిటిసి, జెడ్పిటిసి అభ్యర్థిలను విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి మద్దాలి సర్వోత్తమ రెడ్డి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి కోట మండల రైతు అధ్యక్షులు మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, ఆనంద మూర్తి, ప్రసాద్, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

సంతవేలూరులో వైఎస్సార్‌సీపీ విస్తృత ప్రచారం!

ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్న జడ్పీటీసీ అభ్యర్థి బందెల సురేష్

వరదయ్యపాలెం: అక్టోబర్, 30(శ్రీ చక్ర)వరదయ్యపాలెం మండలం సంతవేలూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థి బందెల సురేష్ ఆధ్వర్యంలో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మమేకమైన బందెల సురేష్ వారి సమస్యలను, స్థానికంగా నెలకొన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని భరోసా కల్పించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీకి చెందిన ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి తనను ఆదరించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పార్టీ విధానాలను వివరిస్తూ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లారు. ప్రచారంలో పాల్గొన్న నాయకులు: ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి, రాష్ట్ర చేనేత విభాగ కార్యదర్శి తిలక్ బాబు, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, నాని రెడ్డి, మాజీ ఎంపీటీసీ సామర్ల హరి, ప్రచార కార్యదర్శి శివ యాదవ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ దొడ్డు వేణు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రవణయ్య, ఉజ్వల రెడ్డి, శబి చక్రవర్తి, జిల్లా ఎస్సీ సెల్ సభ్యుడు ప్రతాప్, గజేంద్ర, గజ, కిషోర్, ప్రశాంత్, డేవిడ్, కిక్ రవి, తులకానయ్య, చెంచురామయ్య, కిష్టయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిమ్మాపురం, నగరడోన లో కూటమి ప్రచార జోరు..

చిప్పగిరి):మండలం పరిధిలోని తిమ్మాపురం, నగరడోన గ్రామాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. కూటమి నాయకులు వైకుంఠం శివప్రసాద్, గుమ్మనూరు నారాయణ, ఏరూరు మీనాక్షి నాయుడు, జడ్పీటీసీ అభ్యర్థి సాహీరా బేగం, ఎంపీటీసీ అభ్యర్థి నగరడోన గోపాల్ కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, నియోజ కవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు. ప్రచారానికి గ్రామాల్లో ప్రజల నుంచి లభించిన ఆత్మీయ స్వాగతం, ఆదరణ నాయకుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్ర మంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

క్లైమాక్స్ కు విజయవాడ మేయర్ ఎన్నికల సమరం

విజయవాడ అక్టోబరు 30, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు గుండెకాయ వంటి విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ ఎన్నికల సమరం క్లైమాక్స్‌కు చేరుతున్న వేళ, క్షేత్రస్థాయి రాజకీయ సమీకరణాలు స్పష్టమైన ఏకపక్ష తీర్పును సూచిస్తున్నాయి. టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి తరఫున మేయర్ అభ్యర్థిగా బరిలోకి దిగిన వంగవీటి రాధాకృష్ణ అనూహ్యమైన ప్రజా మద్దతుతో అత్యంత పటిష్టమైన స్థితిలో దూసుకుపోతున్నారు. బెజవాడ ప్రజానీకంలో వంగవీటి కుటుంబానికి ఉన్న భావోద్వేగ అనుబంధం, దివంగత రంగా అభిమానుల అండదండలతో పాటు, కూటమి పార్టీల ఓటు బ్యాంక్ ఏకతాటిపైకి రావడం రాధాకు ఆధిక్యాన్ని తెచ్చిపెడుతోంది. డివిజన్లలో కూటమి ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోండా ఉమా, సుజనా చౌదరి, జనసేన నేతలు సమన్వయంతో సాగిస్తున్న ప్రచారం రాధా విజయాన్ని ముందే ఖరారు చేసినట్లు కనిపిస్తోంది.గత మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. ఈసారి కనీస పోటీని కూడా ఇవ్వలేక ఘోరమైన ఆత్మరక్షణలో పడిపోయింది. రాధా వంటి మాస్ లీడర్‌ను ఢీకొట్టేందుకు బలమైన సామాజిక, రాజకీయ నేపథ్యం ఉన్న అభ్యర్థిని రంగంలోకి దించడంలో ఆ పార్టీ అధిష్ఠానం విఫలమైంది. ఓటమి ఖాయమని ముందే గ్రహించిన నగరానికి చెందిన ముఖ్య నేతలు, మాజీ మంత్రులు పోటీకి పూర్తిగా ముఖం చాటేశారు. దీంతో అనివార్య పరిస్థితుల్లో మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మికే మళ్లీ టికెట్ కేటాయించాల్సి వచ్చింది. అయితే ఆమె ప్రచారం ఏమాత్రం ఊపు లేకుండా అత్యంత సాదాసీదాగా సాగుతుండటం, గత ఐదేళ్ల పాలనలో కార్పొరేషన్‌లో జరిగిన అవినీతి, పన్నుల భారం వంటి ప్రజావ్యతిరేక అంశాలు ఆమెకు తీవ్ర ప్రతిబంధకంగా మారాయి.వైసీపీ శ్రేణుల్లో నెలకొన్న అంతర్గత అసంతృప్తి, ముఖ్య నేతల సహాయ నిరాకరణ భాగ్యలక్ష్మి అవకాశాలను పూర్తిగా సమాధి చేస్తున్నాయి. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, దేవినేని అవినాష్, మల్లాది విష్ణు వంటి కీలక నేతలు ఎవరికి వారే నామమాత్రంగా దర్శనమిచ్చి వెళ్లిపోతుండటం కేడర్‌ను తీవ్ర గందరగోళానికి గురిచేస్తోంది. నగరంలో ఎక్కడా వైసీపీ ప్రచార హోరు కనిపించకపోవడం, పార్టీ ఇచ్చిన హామీలపై ప్రజల్లో నమ్మకం లేకపోవడంతో కార్పొరేటర్ అభ్యర్థులు సైతం సొంత ఖర్చులతో రిస్క్ తీసుకోలేక చేతులెత్తేస్తున్నారు. నాయకత్వ లేమి, సమన్వయ లోపంతో నగరంలో వైసీపీ ఉనికి కేవలం సోషల్ మీడియా పోస్టులకే పరిమితమవుతోంది.ఇదే సమయంలో, ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచి ప్రత్యేక ఆకర్షణగా మారిన మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు వ్యవహారం క్షేత్రస్థాయిలో ఆశించిన ప్రభావం చూపలేకపోతోంది. బెజవాడను

నిజాయితీగా, అవినీతి రహితంగా తీర్చిదిద్దుతానంటూ ఆయన ప్రచారం మొదలుపెట్టినప్పటికీ.. ఆయన కార్యాచరణ అంతా ఏసీ రూములు, మేధావుల సదస్సులు, యూట్యూబ్ ఇంటర్వ్యూలు, సోషల్ మీడియా లైవ్‌లకే పరిమితమవుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. క్షేత్రస్థాయిలో బస్తీ ప్రజలు, సామాన్య కార్మికులు, నిరుపేద ఓటర్లను నేరుగా ఆకట్టుకునే మాస్ కనెక్ట్ ఆయన వద్ద లేకపోవడం ప్రధాన లోపంగా మారింది. మేధావి వర్గంలో కొంత సానుభూతి లభించినా, అది విజయానికి అవసరమైన సంఖ్యాబలంగా మారే అవకాశాలు కనిపించడం లేదు.బెజవాడ ఎన్నికల ముఖచిత్రాన్ని పరిశీలిస్తే.. కూటమి అభ్యర్థి వంగవీటి రాధా ప్రచారంలోనూ, ప్రజాధారణలోనూ ప్రత్యర్థుల కంటే మైళ్ల దూరంలో ముందంజలో ఉన్నారు. వంగవీటి కుటుంబానికి నగరంతో ఉన్న సుదీర్ఘ అనుబంధం, కూటమి సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు రాధాకు దన్నుగా నిలుస్తున్నాయి. విపక్ష వైసీపీ నిస్తేజం, ఏబీవీ ప్రభావం నామమాత్రమే కావడంతో.. బెజవాడ మేయర్ పీఠంపై కూటమి జెండా ఎగరడం లాంఛనమేనని స్పష్టమవుతోంది. రాజధాని నగర పరిధిలో విజయవాడ కార్పొరేషన్‌ను దక్కించుకోవడం ద్వారా అమరావతి బ్రాండ్‌ను, కూటమి రాజకీయ ఆధిపత్యాన్ని మరింత సుస్థిరం చేసుకునే దిశగా రాధా ప్రయాణం సాఫీగా సాగుతోంది.

ఏలూరు మేయర్ పీఠం కోసం హోరాహోరీ

ఏలూరు, అక్టోబరు 30, ఆంధ్రప్రదేశ్ పట్టణ స్థానిక సంస్థల్లో అమలులోకి వచ్చిన ప్రత్యక్ష ఎన్నికల విధానంతో ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ పీఠం కోసం హోరాహోరీ సమరం నడుస్తోంది. కూటమి పొత్తు ఒప్పందంలో భాగంగా జనసేన పార్టీకి కేటాయించిన ఈ మేయర్ స్థానానికి ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు కూటమి ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలవగా.. ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గంటా మోహన్ రావు ప్రత్యర్థిగా తలపడుతున్నారు.కూటమి అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడికి స్థానిక రాజకీయాల్లో దశాబ్దాల క్షేత్రస్థాయి అనుభవం అతిపెద్ద బలం. గతంలో సుదీర్ఘకాలం టీడీపీలో ఉండి, సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, ఏలూరు మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేసిన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ఆయనకుంది. 2019 నుంచి ఏలూరు జనసేన ఇన్‌చార్జ్‌గా పనిచేస్తూ పార్టీ కేడర్‌ను నిర్మించడంతో పాటు, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్‌గా కార్మిక, ప్రజా సంఘాలతో ఆయనకు బలమైన అనుబంధం ఉంది. దీనికితోడు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చరిష్మా, టీడీపీ–జనసేన సంప్రదాయ కాపు, బీసీ, బలిజ ఓటు బ్యాంకు ఒక్కతాటిపైకి రావడం ఆయనకు కొండంత అడ్వాంటేజ్. అయితే, ఏలూరు మేయర్ సీటు తమకే కావాలంటూ ప్రారంభంలో స్థానిక టీడీపీ కేడర్, ఆశావహులు వ్యక్తం చేసిన తీవ్ర అసంతృప్తి, ఎమ్మెల్యే బడేటి చంటి వర్గంతో సమన్వయం సాధించడంలో తొలుత ఎదురైన అంతర్గత అసంతృప్తి అప్పలనాయుడికి కొంత ప్రతిబంధకంగా మారాయి.మరోవైపు వైసీపీ అభ్యర్థి గంటా మోహన్ రావు కూడా నగరంలో బలమైన ఆర్థిక, సామాజిక వనరులున్న నాయకుడిగా బరిలోకి దిగారు. నగరంలోని బీసీ వర్గాలతో పాటు, సంప్రదాయంగా వైసీపీ వెన్నంటి నిలిచే మైనార్టీ, ఎస్సీ , కొన్ని కార్మిక వాడల ఓటు బ్యాంకుపై ఆయన ప్రధానంగా ఆశలు పెట్టుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అమలైన సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలుస్తూ, ప్రభుత్వంపై వ్యతిరేకతను ప్రచారం చేస్తూ కేడర్‌ను మోహరించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, గత మున్సిపల్ పాలకవర్గంపై ఏలూరు ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత, గతంలో నగరంలో తాగునీటి కాలుష్యంతో పదుల సంఖ్యలో ప్రజలు అస్వస్థతకు గురైన చేదు జ్ఞాపకాలు ఇప్పటికీ నగరవాసుల మదిలో ఉండటం వైసీపీకి అతిపెద్ద మైనస్. అదీగాక, ఓటమి భయంతో నగరానికి చెందిన మాజీ మంత్రులు, కీలక వైసీపీ నేతలు ప్రచారానికి మొహం చాటేయడం, ఆయనకు పూర్తిస్థాయి అంగబలం కరువవ్వడం ప్రధాన బలహీనతగా మారింది.ఈ ఎన్నికల్లో డివిజన్ల స్థాయిలో కార్పొరేటర్ అభ్యర్థుల బలం మేయర్ పోరును ప్రత్యక్షంగా శాసిస్తోంది. నగరంలోని 62 డివిజన్లలో దాదాపు అన్ని చోట్లా కూటమి శ్రేణులు ముందస్తుగా సమన్వయ కమిటీలు వేసుకుని, బూత్ లెవల్ ప్రచారంలో స్పష్టమైన పైచేయి సాధించాయి. గతంలో తమ మధ్య ఉన్న అసంతృప్తులను పక్కనబెట్టి.. టీడీపీ ఎమ్మెల్యే బడేటి చంటి, ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, జనసేన నేతలు ఏకతాటిపైకి వచ్చి అప్పలనాయుడి తరఫున ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మరోవైపు, వైసీపీకి చాలా డివిజన్లలో సమర్థులైన కార్పొరేటర్ అభ్యర్థులే దొరక్కపోవడం, బరిలో ఉన్నవారు సైతం సొంత ఖర్చులతో రిస్క్ తీసుకోలేక చతికిలపడటం మేయర్ అభ్యర్థి గంటా మోహన్ రావుకు క్షేత్రస్థాయిలో గొడ్డలిపెట్టుగా మారింది. సామాజిక సమీకరణాలను నిశితంగా పరిశీలిస్తే.. ఏలూరు నగరంలో దాదాపు 60 శాతానికి పైగా ఉన్న బీసీ, కాపు, వైశ్య, ఉద్యోగ వర్గాలు కూటమి ప్రభుత్వ అభివృద్ధి ఎజెండా, పెన్షన్ల పెంపు, దీపం–2' వంటి సంక్షేమ పథకాల వైపే స్పష్టంగా మొగ్గుచూపుతున్నాయి. అప్పలనాయుడికున్న క్లీన్ ఇమేజ్, స్థానిక నాయకత్వ పట్టు ఆయనకు సాధారణ తటస్థ ఓటర్లలోనూ ఆదరణ తెచ్చిపెడుతోంది. వైసీపీ కేవలం తమ పాత సంప్రదాయ ఓట్లను మాత్రమే నిలుపుకోగలుగుతుండగా, కొత్తగా ఓటర్లను ఆకర్షించే అంశాలేవీ ఆ పార్టీ వద్ద లేకపోవడం ప్రచారంలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.మేయర్ ప్రత్యక్ష పోరులో కూటమి–జనసేన అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడికే దాదాపు 65 నుంచి 70 శాతం మేర స్పష్టమైన విజయావకాశాలు కనిపిస్తున్నాయి. టికెట్ కేటాయింపు సమయంలో తలెత్తిన విభేదాలను అధిగమించి కూటమి శ్రేణులు ఏకతాటిపైకి రావడం ఆయనకు అతిపెద్ద రక్షాకవచంగా మారింది. దీంతో గంటా మోహన్ రావు గట్టి పోటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకుని, అక్కడ జనసేన జెండా ఎగరడం దాదాపు లాంఛనమేనని అనుకోవచ్చు.

మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరట

రాజమండ్రి, అక్టోబరు 30, (న్యూస్ పల్స్)వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావం వల్ల నిత్యావసర సరుకుల ధరలు నింగినంటుతుండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతర్జాతీయంగా, దేశీయంగా పెరిగిన ద్రవ్యోల్బణ భారాన్ని సామాన్యులపై పడకుండా నిరోధించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నారు. రాబోయే దీపావళి పండుగ నుంచే రాష్ట్రంలోని పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా రేషన్ షాపుల్లో నిత్యావసర వస్తువులను మార్కెట్ ధరల కంటే సగానికి పైగా తక్కువ రేటుకే అందుబాటులోకి తేవాలని పౌరసరఫరాల శాఖను ఆదేశించారు.ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక సబ్సిడీ ప్రణాళిక ప్రకారం.. మార్కెట్‌లో కిలో రూ.160 నుంచి రూ. 180 వరకు పలుకుతున్న కందిపప్పును కేవలం రూ. 100 కే అందించనున్నారు. అలాగే లీటరు పామాయిల్‌ను రూ. 125 కే, గోధుమపిండిని కిలో రూ. 25 కే పంపిణీ చేయనున్నారు. వీటితో పాటు క్వాలిటీ బియ్యాన్ని తక్కువ ధరలకే అందించేందుకు ప్రత్యేక మొబైల్ వాహనాలు, రైతు బజార్లను విస్తృతంగా వినియోగించుకోవాలని నిర్ణయించారు. బహిరంగ మార్కెట్‌లో రేట్ల కృత్రిమ కొరతను అరికట్టేందుకు, ఉల్లిపాయల నిల్వలను కూడా నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా అధికారులను సీఎం ఆదేశించారు.ప్రజా పంపిణీ వ్యవస్థ , రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకు ఈ సరుకులను పంపిణీ చేయడం వల్ల రాష్ట్ర ఖజానాపై నెలకు దాదాపు రూ. 100 కోట్ల మేర అదనపు ఆర్థిక భారం పడుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు అంచనా వేశారు. అయితే, ఎంతటి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఎల్ నినో వల్ల పెరిగిన ధరల నుంచి సామాన్యులకు ఊరట కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పేదల కడుపు నింపే విషయంలో సంక్షేమానికి వెనుకాడేది లేదని తేల్చిచెప్పారు.దీపావళి కానుకగా అందుబాటులోకి రానున్న ఈ పథకం ద్వారా రాష్ట్రంలో కోట్లాది మంది కార్డుదారులు , సామాన్య ప్రజలు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఒకవైపు పండుగ సీజన్,మరోవైపు ఎల్ నినో ప్రభావంతో కూరగాయలు, దినుసుల ధరలు మండిపోతున్న తరుణంలో చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం మధ్యతరగతి గృహిణులకు ఎనలేని ఊరటనిస్తోంది. ప్రభుత్వం సకాలంలో స్పందించి చౌక ధరల సరుకులను రేషన్ డిపోల వేదికగా అందుబాటులోకి తేవడంపై పబ్లిక్ సర్కిల్స్‌లో హర్షం వ్యక్తమవుతోంది.

చిత్తూరు రాజకీయాల్లో ఆసక్తికర పోరు!

తిరుపతి, అక్టోబరు 30, తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో విద్యార్థి దశ నుంచే పరిచయమైన రాజకీయ నాయకుల మధ్య మొదలైన పోటీ, కాలక్రమంలో చిత్తూరు జిల్లా రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయికి చేరింది. చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖరరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. ఈ ముగ్గురి రాజకీయ ప్రయాణాలు 1978 ఎన్నికలతో కొత్త మలుపు తిరిగాయి. అయితే, వీరిలో పెద్దిరెడ్డి ప్రస్థానం ప్రత్యేకంగా నిలుస్తుంది. తొలి ప్రయత్నాల్లో పరాజయాలు ఎదురైనా, వెనకడుగు వేయకుండా తన రాజకీయ బలాన్ని పెంచుకుంటూ ముందుకు సాగారు. మరోవైపు చంద్రబాబు నాయుడు 1983 ఎన్నికల్లో చంద్రగిరి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవిచూశారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరి కుప్పం నియోజక వర్గాన్ని తన రాజకీయ కంచుకోటగా మార్చుకున్నారు. ఇలా ఒకే కాలంలో రాజకీయాల్లోకి వచ్చిన నేతలు వేర్వేరు మార్గాల్లో ఎదిగినా, చిత్తూరు జిల్లా రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయ ప్రయాణం మాత్రం ఆరంభం నుంచే ఎత్తుపల్లాలతో సాగింది. 1978లో పీలేరు నియోజకవర్గం నుంచి జనతా పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆయనకు తొలి ఎన్నికల్లోనే ఓటమి ఎదురైంది. కాంగ్రెస్ అభ్యర్థి మొగల్ సైపుల్లాబేగ్ విజయం సాధించడంతో అసెంబ్లీలో అడుగుపెట్టాలన్న ఆయన ఆశ నెరవేరలేదు. ఆ తర్వాత 1981లో చౌడేపల్లె సమితి ఎన్నికల్లో పోటీ చేసినా కెళవాతి రామకృష్ణారెడ్డి చేతిలో పరాజయం పాలయ్యారు. వరుస ఎదురుదెబ్బలు తగిలినా రాజకీయాలను విడిచిపెట్టకుండా తన ప్రయత్నాలను కొనసాగించారు. 1985 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పీలేరు నుంచి పోటీ చేసినప్పటికీ మరోసారి ఓటమి తప్పలేదు. వరుసగా ఎదురైన ఈ ఫలితాలు ఆయన రాజకీయ లక్ష్యానికి అడ్డుకట్ట వేయలేకపోయాయి. ఓటముల నుంచి పాఠాలు నేర్చుకుంటూ, నియోజకవర్గంలో తన రాజకీయ పునాదులను బలోపేతం చేసుకోవడంపై దృష్టి పెట్టారు. 1989 ఎన్నికలు పెద్దిరెడ్డి రాజకీయ జీవితంలో కీలకమైన మలుపుగా నిలిచాయి. పీలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన ఆయన తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టారు. అయితే, ఆ విజయంతోనే ఆయనకు ఎదురులేని రాజకీయ ప్రస్థానం మొదలైందని చెప్పలేం. 1994 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జీవీ శ్రీనాథరెడ్డి చేతిలో ఓటమి ఎదురైంది. కానీ 1999 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి తిరిగి విజయం సాధించారు. ఈ దశ నుంచి పెద్దిరెడ్డి రాజకీయ వ్యూహాలు, స్థానిక సమీకరణాలు, ప్రత్యర్థుల బలాబలాలను అంచనా వేసే తీరుపై చిత్తూరు జిల్లా రాజకీయాల్లో చర్చ పెరిగింది. ఎన్నికల్లో గెలుపోటములు సహజమైనప్పటికీ, ఓటమి తర్వాత మళ్లీ పుంజుకోవడం ఆయన రాజకీయ ప్రస్థానంలో ప్రధాన లక్షణంగా కనిపించింది. పీలేరులో ఏర్పరచుకున్న పునాది, తదుపరి రాజకీయ ఎదుగుదలకు బాటలు వేసింది.కాలక్రమంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రభావం పీలేరు రాజకీయాలకే పరిమితం కాలేదు. పుంగనూరు నియోజకవర్గంలో తన రాజకీయ ప్రాబల్యాన్ని పెంచుకుంటూ చిత్తూరు జిల్లా రాజకీయాల్లో కీలక నేతగా ఎదిగారు. మరోవైపు చంద్రబాబు నాయుడు కుప్పం కేంద్రంగా తన పట్టును కొనసాగించడంతో జిల్లాలో రెండు ప్రధాన రాజకీయ శిబిరాల మధ్య పోటీ మరింత ఆసక్తికరంగా మారింది. పెద్దిరెడ్డి తన రాజకీయ వారసత్వాన్ని కుటుంబ సభ్యులకూ విస్తరించారు. కుమారుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఎంపీగా, సోదరుడు పెద్దిరెడ్డి ద్వార కనాథరెడ్డి ఎమ్మెల్యేగా రాజకీయాల్లో కొనసాగడం కుటుంబ ప్రభావాన్ని ప్రతిబింబిస్తోంది. అయితే, ఎన్నికల విజయాలను కేవలం వ్యక్తిగత వ్యూహాలకే ఆపాదించలేం. స్థానిక నాయకత్వం, పార్టీ బలం, ప్రజల మద్దతు, నియోజకవర్గ సమస్యలపై స్పందన వంటి అంశాలూ కీలక పాత్ర పోషిస్తాయి. మొత్తంగా చూస్తే, తొలి ఓటముల నుంచి జిల్లా స్థాయి ఆధిపత్యం వరకు పెద్దిరెడ్డి సాగించిన ప్రయాణం చిత్తూరు రాజకీయాల్లో ఆసక్తికరమైన అధ్యాయంగా నిలుస్తోంది.

డోన్ మున్సిపాల్టీలో ఒంటరి పోరు

కర్నూలు, అక్టోబరు 30, (న్యూస్ పల్స్)డోన్ మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది. ఐదేళ్ల పాటు నియోజకవర్గంలో ఆధిపత్యం చలాయించిన మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, స్థానిక సంస్థల సమరంలో తమ పట్టు కోల్పోకుండా గట్టిగా పోరాడుతున్నట్లు కలరింగ్ ఇచ్చేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో , బేతంచర్ల వంటి సొంత మండలంలో తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఎదురై అభ్యర్థులు కొరవడినప్పటికీ, డోన్ పురపాలక సంఘం పరిధిలో మాత్రం తమ ఉనికిని కాపాడుకునేందుకు కోట్ల కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ పోటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.డోన్ పట్టణ పరిధిలో వైఎస్సార్సీపీకి ఇంకా మిగిలి ఉన్న కొద్దిపాటి వర్గ బలాన్ని ఏకం చేసి, కనీసం పోటీ ఉందనే అభిప్రాయాన్ని కల్పించేందుకు బుగ్గన రోజూ ప్రచారంలో పాల్గొంటున్నారు. అయితే, ఓటమి భయంతోనే ఆయన సానుభూతి కార్డ్ వాడుతున్నారని,కోట్ల సుజాతమ్మపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం ద్వారా వివాదాన్ని రాజేసి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కోట్ల సుజాతమ్మపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. స్వయంగా ఆమే మున్సిపల్ చైర్మన్ బరిలో ఉన్నారు.ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి, ఆయన సతీమణి కోట్ల సుజాతమ్మ డోన్ మున్సిపాలిటీని కూటమి ఖాతాలో వేసేందుకు వార్డుల వారీగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. 32 వార్డుల్లో బలమైన స్థానిక నాయకులను పోటీలో నిలిపి, బుగ్గన హయాంలో జరిగిన అభివృద్ధి లోపాలు, అక్రమాలను ఓటర్ల ముందుకు తీసుకెళ్తున్నారు. కోట్ల సుజాతమ్మనే మున్సిపల్ చైర్మన్‌గా టీడీపీ హైకమాండ్ ఖరారు చేసింది. గతంలో ఎమ్మెల్యేగా చేసినప్పటికీ పోటీకి సుజాతమ్మ అంగీకరించిరంగంలోకి దిగారు. ఒకవైపు బుగ్గన డోన్ మున్సిపాలిటీలో గట్టిగా పోరాడుతున్నట్లు మీడియా ముందుకు వస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం నామినేషన్ల ఘట్టం నుంచే టీడీపీ–జనసేన కూటమి స్పష్టమైన ఆధిక్యం కనబరుస్తోంది. బలమైన అభ్యర్థి కావడంతో బుగ్గన రాజేంద్రనాథ్ ఆరోపణలతో ఎదురుదాడి చేస్తున్నారు.

మచిలీపట్నంలో వర్ష బీభత్సం..

రెండు రోజులైనా తగ్గని నీరు

జలమయమైన రహదారులు.. ప్రజలకు తప్పని ఇక్కట్లు

మచిలీపట్నం,అర్నబ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మచిలీపట్నం నగరం జలమయమైంది. ఎటు చూసినా రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తుండటంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిసి రెండు రోజులు గడుస్తున్నప్పటికీ రహదారులపై నీరు ఏమాత్రం తగ్గకపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.నగరంలోని పలు ప్రాంతాల్లో రహదారులు వర్షపు నీటితో నిండిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. రోడ్లపై నిలిచిపోయిన నీరు డ్రైనేజీలను తలపిస్తుండటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు, పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.వర్షపు నీరు సకాలంలో బయటకు వెళ్లకపోవడంతో నగరంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి నిల్వలను తొలగించి, రహదారులపై సాధారణ పరిస్థితులు నెలకొనేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలు ఒకవైపు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుండగా, మరోవైపు రెండు రోజులైనా రోడ్లపై నీరు తగ్గకపోవడం నగర ప్రజలకు మరింత భారంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి వర్షపు నీటిని తొలగించే చర్యలను వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

ఏపీకి మళ్లీ వర్ష గండం

నవంబర్ 2, 3 తేదీల్లో కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం

అర్నబ్ తుపాను ప్రభావం నుంచి ఏపీ ఇంకా కోలుకోకముందే బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. దక్షిణ అండమాన్ సముద్రం పరిసరాల్లో ఏర్పడిన ఈ వాతావరణ వ్యవస్థ రానున్న రోజుల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.దీని ప్రభావంతో నవంబర్ 2, 3 తేదీల్లో విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాలు, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.తీర ప్రాంతాల్లో గంటకు 45?55 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే సూచనలు ఉన్నాయి. సముద్రంలో అలజడి ఉండే అవకాశం నేపథ్యంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి.ఇప్పటికే అర్నబ్ తుపాను కారణంగా పంటలు దెబ్బతిని రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో మరో అల్పపీడనం ఏర్పడటంతో కోస్తా జిల్లాల ప్రజల్లో ఆందోళన మొదలైంది.వాతావరణ శాఖ తాజా హెచ్చరికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండండి.

శ్రీచక్ర
శనివారం, 31-10-2026

కర్ణాటక స్టైల్ 'టమాటో బాత్'.. ఇలా ఈజీగా ఇంట్లోనే చేసుకోండి..!

టమాటో బాత్ అనగానే చాలామందికి నోరూరుతుంది. సాధారణ పద్ధతిలో కాకుండా కర్ణాటక స్టైల్ లో టమాటో బాత్ చాలా టేస్టీగా ఉంటుంది. టమాటో బాత్ ను ఇంట్లోనే సులభంగా చేసుకోవడమూ ఈజీనే. అయితే ఈ టమాటో బాత్ ను సులభంగా ఎలా తయారు చేసుకోవాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? టమాటో బాత్ తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే టమాటోలు 500 గ్రాములు, బొంబాయి రవ్వ రెండు కప్పులు, నూనె లేదా నెయ్యి నాలుగు టేబుల్ స్పూన్లు, ఉల్లిపాయలు రెండు పెద్దవి, కరివేపాకు ఒక రెబ్బ, పచ్చిమిర్చి మూడు లేదా నాలుగు, జీడిపప్పు ఒక టేబుల్ స్పూన్, పోపు దినుసులు ఒక టేబుల్ స్పూన్, శనగపప్పు లేదా మినపప్పు ఒక టేబుల్ స్పూన్, గరం మసాలా రెండు టేబుల్ స్పూన్ లు, కొత్తిమీర కొద్దిగా, నిమ్మరసం కొద్దిగా తీసుకోవాలి. టమాటో బాత్ తయారీ విధానం చూస్తే.. ముందుగా టమాటోలను కడగాలి. సన్నని ముక్కలుగా తరిగి పక్కన పెట్టుకోవాలి. అలాగే ఒక గిన్నెలో నూనె లేదా నెయ్యి వేడి చేయాలి. అందులో కరివేపాకు, పచ్చిమిర్చి వేసి వేయించుకోవాలి. ఆ తర్వాత అందులోనే ఉల్లిపాయ ముక్కలు, శనగపప్పు, జీడిపప్పు వేయాలి. ఇప్పుడు ఆ మిశ్రమంలోనే ఉల్లిపాయలు బంగారు రంగు వచ్చేంత వరకూ వేయించుకోవాలి. ఆ తర్వాత అందులోనే టమాటో ముక్కలు, ఉప్పు, గరం మసాలా వేయాలి. టమాటోలు మెత్తబడే వరకూ అలాగే మూతపెట్టి ఉడికించుకోవాలి. ఆ తర్వాత ఈ మిశ్రమంలో అవసరమైన నీటిని పోసి మరిగించుకోవాలి. నీరు మరిగిన తర్వాత అందులో వేయించిన బొంబాయి రవ్వను కొద్దికొద్దిగా వేస్తూ ఉండలు కట్టకుండా కలుపుకోవాలి. చివరగా బాగా ఉడికించుకుని ఆ మిశ్రమంలో నిమ్మరసం, కొత్తిమీర చల్లుకోవాలి. అంతే సూపర్ టేస్టీ టమాటో బాత్ రెడీ అయినట్టే..

జేబులో ఉల్లిపాయ పెట్టుకుంటే వడదెబ్బ తగలదా..?

ఉష్ణోగ్రతలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. ఎండ వేడిమికి శరీరం డీహైడ్రేషన్ బారిన పడుతోంది. ఇలాంటి వాతావరణంలో ఆరోగ్య పరంగా జాగ్రత్తలు అవసరం. భానుడి భగభగలు మండిస్తుండడంతో హీట్ స్ట్రోక్ బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ నేపధ్యంలో జేబులో ఉల్లిపాయ పెట్టుకోండి.. వడదెబ్బ తగలదు' అంటూ కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఇచ్చిన సలహా ఇటీవల చర్చనీయాంశమైంది. నిజంగానే ఉల్లిపాయను జేబులో పెట్టుకుని ఎండలోకి వెళితే హీట్ స్ట్రోక్ ప్రమాదాన్ని నివారించవచ్చా.. ఈ అంశం పైన నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదనే సామెత ఉంది. సహజంగానే ఉల్లిపాయ రసం శరీర ఉష్ణోగ్రతను సాధారణంగా ఉంచడానికి సహాయపడుతుంది. కనుక వేసవిలో ఉల్లిపాయలు తింటే శరీరం చల్లగా ఉంటుంది. అయితే వడదెబ్బ తగలకుండా ఉండేందుకు జేబులో ఉల్లిపాయలు పెట్టుకుని బయటకు వెళ్తే ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు. జేబులో ఉల్లిపాయ పెట్టుకో వడం వల్ల వడదెబ్బ నుంచి రక్షణ లభిస్తుందనే విషయానికి శాస్త్రీయ ఆధారాలు లేవు. ఉల్లిపాయ లో కొన్ని సహజ గుణాలు ఉన్నాయనేది నిజం. ముఖ్యంగా ఉల్లిపాయను ఆహారంగా తీసుకుంటే శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. దాంతో కొంతవరకు శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడవచ్చు. ఉల్లిపాయల్లో సోడియం, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఈ రెండు మినరల్స్ శరీరంలో ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ నిర్వహించడానికి సహాయపడతాయి. ంవేసవిలో జాగ్రత్తలు అవసరం కాగా, ఉల్లిపాయను జేబులో పెట్టుకోవడం కన్నా, దాన్ని ఆహారంలో భాగంగా తీసుకోవడం మంచిది. అయితే వడదెబ్బ నుంచి రక్షణకు సరైన జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ఉల్లిపాయ రసం కూడా జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఉల్లిపాయలలో క్వెర్సెటిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది వేడి నుంచి ఉపశమనం కలిగించేలా పనిచేస్తుంది. ఉల్లిపాయ రసం వడదెబ్బ తగలకుండా చేయడమే కాదు వడదెబ్బకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే.. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలోకి వెళ్లకపోవడం మంచిది. తరచుగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్ళ, నిమ్మరసం, లేదా ఓఆర్ఎస్ (రాఖీా) తాగాలి. దోసకాయ, పుచ్చకాయ, నారింజ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లను, కూరగాయలను తినాలి. ఆల్కహాల్, కెఫిన్ (కాఫీ, టీ), చక్కెర పానీయాలు డీహైడ్రేషన్‌కు దారితీస్తాయి, కాబట్టి వాటిని తగ్గించాలి.

సూపర్ టేస్టీ 'సాంబార్ రైస్'.. ఇలా చేస్తే గిన్నె మొత్తం ఊడ్చేస్తారు..!

సాంబార్ అంటే చాలా మందికి నోరూరుతుంది. ముఖ్యంగా వేసవి కాలంలో సాంబార్ ను తినేందుకు ఎక్కువమంది ఇష్టపడుతుంటారు. సాంబార్ రైస్ బయట రెస్టారెంట్స్ లో వివాహాది శుభకార్యాలయాల్లో చాలా అద్భుతంగా ఉంటుంది. అయితే అదే టేస్ట్ తో ఇంట్లోనే ఈజీగా సాంబార్ రైస్ ను ఎలా తయారు చేసుకోవాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? ఇక్కడ చూద్దాం.. సాంబార్ రైస్ కు కావాల్సిన పదార్థాలు చూస్తే బియ్యం ఒక కప్పు, కందిపప్పు అర కప్పు, సాంబార్ పొడి రెండు టేబుల్ స్పూన్ లు, ఉల్లిపాయలు రెండు, టమాటోలు రెండు, క్యారెట్ ఒక ముక్క, ములక్కాయ రెండు ముక్కలు, చింతపండు రసం అర కప్పు, పోపు గింజలు ఒక టేబుల్ స్పూన్, నూనె పావు కప్పు, కరివేపాకు రెండు రెబ్బలు, కొత్తిమీర తగినంత తీసుకోవాలి. ఇప్పుడు సాంబార్ రైస్ తయారీ విధానం చూస్తే ముందుగా బియ్యం, కందిపప్పును శుభ్రంగా కడిగి నానబెట్టుకోవాలి. ఆ తర్వాత ఒక పాత్రలో నీళ్లు పోసి అందులో నానబెట్టిన బియ్యం, కందిపప్పు వేసి ఉడికించుకోవాలి. ఇప్పుడు మరో పాత్ర తీసుకుని అందులో నూనె పోయాలి. నూనె వేడెక్కిన తర్వాత పోపు గింజలు, కరివేపాకు, ఉల్లిపాయలు వేసి వేయించుకోవాలి.

ఇప్పుడు ఆ మిశ్రమంలో టమాటోలు, క్యారెట్, ములక్కాయ ముక్కలు, సాంబార్ పొడి, ఉప్పు, చింతపండు రసం వేసుకుని బాగా ఉడికించుకోవాలి. ఆ తర్వాత ఉడికిన సాంబార్ మిశ్రమాన్ని అన్నం- పప్పుతో కలిపి కొత్తిమీరతో గార్నిష్ చేసుకోవాలి.

ఈ కూరగాయను తింటే.. ఏ ఓఆర్ఎస్ ప్యాకెట్ల అవసరమూ ఉండదు

మనం రోజూ వండుకునే కూరగాయలలో సొరకాయ ఒకటి. దీన్ని తినడానికి చాలామంది పెద్దగా ఇష్టపడరు గానీ అత్యంత ఆరోగ్యకరమైన కూరగాయల్లో ఒకటి. అంతేకాదు.. మల్టిపుల్ బెనిఫిట్స్ ను అందించే సామర్థ్యం దీనికి ఉంది. ప్రత్యేకించి ఎండాకాలంలో దీన్ని తీసుకోవడం వల్ల శరీరానికి చలువ చేస్తుందని ప్రతీతి. బేక్ చేయడం, కూరగా వండుకోవడం వంటి పలు రకాలుగా దీనిని తినవచ్చు. రోజువారీ ఆహారంలో చేర్చుకోవచ్చు. దీని అద్భుత ప్రయోజనాలు తెలిస్తే మీ రోజువారీ ఆహారంలో సొరకాయ చోటు కల్పిస్తారు. సొరకాయ విటమిన్ సీ సహా అనేక అమైనో ఆమ్లాలకు గొప్ప వనరు. అంతేకాకుండా, ఇందులో అధిక మోతాదులో థయామిన్ ఉంటుంది, ఇది శరీరంలోని మంటను తగ్గిస్తుంది. తరచుగా ఉష్ణోగ్రత మార్పులు, డీహైడ్రేషన్ వంటివి శరీరంలో మంటకు కారణమవవచ్చు. సొరకాయ వంటి కూరగాయలు కడుపులోని అసౌకర్యాన్ని, మంటను తగ్గించి, జీర్ణ సంబంధిత సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. సొరకాయలో దాదాపు 92 శాతం నీరు ఉంటుంది, ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి అద్భుతమైన కూరగాయ. వేసవిలో దీనిని తీసుకోవడం ద్వారా శరీరంలో నీటి సమతుల్యతను కాపాడుకోవచ్చు, తద్వారా డీహైడ్రేషన్ నుండి రక్షణ లభిస్తుంది. దీని చల్లదనాన్నిచ్చే గుణాలు శరీరాన్ని ప్రశాంతంగా ఉంచి, అధిక వేడి వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గిస్తాయి. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న సమయంలో మీ డైట్‌లో ఇది ఉత్తమమైన కూరగాయ. సొరకాయలో పీచు పదార్థం అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది, ఇది జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. అపక్రమ మలవిసర్జన సమస్యతో బాధపడేవారికి సొరకాయ తీసుకోవడం వల్ల ఉపశమనం లభిస్తుంది. ఈ కూరగాయలోని నీటి కంటెంట్ శరీరాన్ని సహజంగా డిటాక్స్ చేయడంలో, శరీర వేడిని తగ్గించడంలో కూడా తోడ్పడుతుంది. ఇది శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, రక్తాన్ని శుద్ధి చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. సొరకాయలో అధిక నీటి కంటెంట్, ఫినోలిక్ సమ్మేళనాలు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల ఇది చర్మం, జుట్టు ఆరోగ్యానికి ఎంతగానో ఉపకరిస్తుంది. శరీరం రక్తాన్ని శుభ్రపరిచి, అనవసరమైన మలినాలను తొలగించడం ద్వారా ఇది సహజ డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది. దీనివల్ల జుట్టు నాణ్యత మెరుగుపడి, చర్మ సమస్యలు తగ్గుతాయి. అంతేకాకుండా, సొరకాయ సహజంగా తేమను అందించే గుణాన్ని కలిగి ఉండటం వల్ల చర్మం మరింత హైడ్రేటెడ్‌గా, తాజాగా కనిపిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి సొరకాయ దివ్య ఔషధం. ఇందులో పీచు పదార్థం అధికంగా, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది కడుపు నిండిన అనుభూతిని కలిగించి, తక్కువ మొత్తంలో ఆహారం తీసుకునేలా చేస్తుంది. భోజనంలో సొరకాయను చేర్చుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది, అతిగా తినడాన్ని నివారిస్తుంది, తద్వారా బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

తాటి ముంజలు - బీపీ, షుగరు, లివర్ బాధితులకు ఊహించని ప్రయోజనాలు..!!

వేసవిలో తాటి ముంజలకు ఓ ప్రత్యేకత ఉంది. వాటి పొట్టుతీసి, నోట్లో వేసుకుంటే ఐస్‌లా కరిగి పోవాల్సిందే. లేత కొబ్బరిని తలపించే, తాటి ముంజల్లోని నీళ్లు అమృతాన్ని తలపిస్తాయి. ఏడాదిలో ఒక్కసారే.. అదీ మండే ఎండలకు చెక్ పెడుతూ వచ్చే తాటి ముంజలు కాలానికి తగ్గట్టుగా వివిధ రుచుల్లో లభిస్తున్నాయి. వేసవిలో దాహార్తిని తీర్చడమేగాక, పోషకాల గనిగా వీటికి పేరుంది. డీహైడ్రేట్ సమస్య నుంచి బయట పడేందుకు ప్రకృతి అందించిన ఒక అద్భుతమైన వరప్రసాదమే తాటి ముంజలు. వీటితో అనేక రకాలైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. నీటి శాతం ఉన్నందున తాటి ముంజలు శరీరం నిర్జలీకరణం కాకుండా నివారిస్తాయి. ఇందులో క్యాలరీలు చాలా తక్కువ. విటమిన్ సి, కె, ఈ లతో పాటు ప్రొటీన్, ఐరన్, కాల్షియం, కార్బోహైడ్రేట్లు, పీచుపదార్థాలు అధికంగా ఉంటాయి. అయితే.. ఇవి ఎక్కువ కాలం నిల్వ ఉండవు. అందుకే కొన్నవెంటనే ఫ్రెష్‌గా తినడం మంచిది. ఒకవేళ ఫ్రిజ్‌లో పెట్టినా రెండు మూడు రోజుల్లోపే తినేయాలి. ముంజల్లో ం, అ, ఇ, ఐ విటమిన్లతోపాటుగా ః-కాంప్లెక్స్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఐరన్, పొటాషియం, కాల్షియం, ఫాస్పరస్, జింక్ వంటి ఖనిజాలు కూడా దండిగా ఉంటాయని చెబుతున్నారు. ముంజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీని వల్ల మలబద్ధకం సమస్య నుంచి బయట పడొచ్చని సూచిస్తున్నారు. అంతేకాకుండా ఎసిడిటీ, అల్సర్ వంటి ప్రాబ్లమ్స్ నుంచి కూడా రిలీఫ్ లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఊహించని ఆరోగ్య ప్రయోజనాలు తాటి ముంజలు ఆరగిస్తే కొంతమేరకు డీహైడ్రేషన్ బారినపడకుండా కాపాడుకోవచ్చు. ఇవి శరీరంలోని ఎలక్ట్రోలైట్స్‌ను బ్యాలెన్స్ చేసి వడదెబ్బకు గురికాకుండా కాపాడతాయి. శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూస్తాయి. అందుకే వీటిని తిన్నవెంటనే శరీరం రిఫ్రెష్ అవుతుంది. తాటి ముంజల్లో విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. జలుబు, దగ్గు, ఇన్‌ఫెక్షన్ల నుంచి పోరాడే శక్తి లభిస్తుంది. ఎండా కాలంలో వేధించే చర్మ సమస్యలు, అలర్జీలను నివారించడానికి కూడా ఇవి నేచురల్ మెడిసిన్ మాదిరిగా పనిచేస్తాయని, ముంజల గుజ్జును రాసుకుంటే పొడిబారిన చర్మం నిగారిస్తుందని సూచిస్తున్నారు. తాటిముంజల లో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. బాడీలోని వేస్టేజ్?ను బయటకు పంపించడంలో ముంజలు చాలా హెల్ప్ చేస్తాయి. రక్తపోటును నియంత్రిస్తాయని, లివర్ ఆరోగ్యాన్ని కాపాడుతాయని కిడ్నీలు, గుండె ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. మూత్ర సంబంధిత ఇబ్బందులను తగ్గించడంతోపాటు, డయాబెటిస్ నియంత్రణలోనూ ముంజలు ఉపయోగపడతాయని చెబుతున్నారు. వీటివల్ల దాహం తీరడమే కాకుండా ఆరోగ్యానికీ ఎంతో మేలు జరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

డయాబెటిస్ ఉన్నవాళ్లు భేషుగ్గా ఈ పండ్లు తీసుకోవచ్చు గానీ

డయాబెటిస్‌తో బాధపడేవారు సాధారణంగా పండ్లకు దూరంగా ఉంటారు. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయనే ఉద్దేశంతో చాలావంది వాటి జోలికి వెళ్లను కూడా వెళ్లరు. ఈ అభిప్రాయం సరైంది కాదు. వాస్తవానికి.. కొన్ని పండ్లు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సరైన పండ్లను ఎంచుకోవడం, వాటి ప్రభావంపై అవగాహన ముఖ్యం. డయాబెటిస్ ఉన్నవాళ్లు మితంగా తీసుకోవాలిౕన అయిదు అద్భుత పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. బెర్రీలు డయాబెటిస్ ను నియంత్రిస్తాయి. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, రాస్‌బెర్రీలు, బ్లాక్‌కరెంట్స్ వంటి వాటిలలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. వీటిలో ఫైబర్, యాంటీఆకస్‌డెంట్లు పుష్కలం. టైప్ 1 డయాబెటిస్ నుండి రక్షణ కల్పిస్తాయి. ఒక కప్పు బెర్రీలలో 15-20 గ్రాముల కార్బోహైడ్రేట్లు లభిస్తాయి. బెర్రీలు టైప్ 1 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించగలవని, వాటిలోని పాలిఫెనాల్స్ ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించగలవని ఓ పరిశోధనలో వెల్లడైంది. ఆపిల్స్ కూడా అంతే. వీటిని కూడా డయాబెటిస్ ఉన్న వాళ్లు తమ రోజువారీ ఆహారంలో చేర్చుకోవచ్చు. యాపిల్‌లో కూడా గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటమే కాకుండా, ఫైబర్‌కు గొప్ప వనరు. ఆపిల్స్ జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పెక్టిన్ అనే పోషకం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇవి ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి, బరువు నిర్వహణకు తోడ్పడతాయి. వీటిని మితంగా తీసుకోవాలి. ఆశ్చర్యంగా అనిపించినా, డయాబెటిస్ రోగులు మామిడి పండ్ల రుచిని కూడా ఆస్వాదించవచ్చు. జార్జ్ మేసన్ యూనివర్సిటీ చేసిన ఓ అధ్యయనం ప్రకారం, యాపిల్ ప్రీడయాబెటిస్‌తో బాధపడుతున్న వయోజనులకు రక్షణ కల్పించగలదని గుర్తించారు. మామిడిలోని చక్కెరతో పాటు, ఫైబర్, ఇతర విటమిన్లు, పోషకాలు అదనపు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. 32 గ్రాముల చక్కెర కలిగిన మామిడి పండు, 11 గ్రాముల చక్కెర ఉన్న గ్రానోలా బార్ కంటే ఎక్కువ ప్రయోజనకరమైనది. కివీని కూడా డయాబెటిస్ ఫ్రెండ్లీ ఫ్రూట్ గా పరిగణిస్తారు. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. కివీలోని విటమిన్ సీ, యాంటీఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడతాయి. ఫైబర్ చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. పోర్షన్ కంట్రోల్ కీలకం. రోజుకు ఒకటి లేదా రెండు కివీలకు మాత్రమే పరిమితం అవ్వాలి. ఇది జీర్ణ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అవకాడోలు కూడా డయాబెటిస్ ను నియంత్రించగలవు. ఇవి ఆరోగ్యకరమైన మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలపై ఎటువంటి ప్రభావం చూపవు. అవకాడోలు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తాయి. మధుమేహ రోగులకు అవసరమైన గుండె రక్షణ ప్రయోజనాలను కూడా అందిస్తాయి.

గంభీర్ కోసం నాలుగు ఫ్రాంఛైజీల పోటీ.. కోచ్‌గా చేరాలంటూ..!

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఐపీఎల్ ఫ్రాంచైజీల నుంచి భారీ డిమాండ్లు ఏర్పడినట్లు తెలుస్తోంది. 2027 వన్డే ప్రపంచ కప్ వరకు భారత జట్టు ప్రధాన కోచ్‌గా గంభీర్ కొనసాగాల్సి ఉంది. 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్ వరకు పదవీకాలాన్ని పొడగించే అవకాశం లేకపోలేదు. ఈ క్రమంలో 2028 ఐపీఎల్‌సీజన్ కోసం పలు ఫ్రాంచైజీలు ఇప్పటి నుంచే దృష్టి సారించినట్లు వార్తలు వస్తున్నాయి. గంభీర్‌ను మెంటార్ లేదా కోచ్‌గా నియమించుకునేందుకు ఏకంగా నాలుగు ఐపీఎల్ ఫ్రాంచైజీలు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఓ ఫ్రాంచైజీతో గంభీర్ వర్గం ప్రాథమికంగా చర్చలు కూడా జరిపినట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.2024లో కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్)కు ఐపీఎల్ టైటిల్ అందించడంలో కీలక పాత్ర పోషించిన గంభీర్.. ఆ తర్వాత రాహుల్ ద్రవిడ్ స్థానంలో టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. అంతకుముందు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ), కేకేఆర్ జట్లకు మెంటార్‌గా వ్యవహరించాడు. అయితే 2028 ఐపీఎల్ సీజన్ కోసం నాలుగు ఫ్రాంచైజీలు గంభీర్‌ను తమ జట్టులోకి తీసుకోవాలని భావిస్తున్నట్లు జాతీయ మీడియాలో కథనం వెలువడింది. కేకేఆర్ కూడా ఈ జాబితాలో ఉన్నట్లు తెలిపింది. మరోవైపు గంభీర్ బృందానికి చెందిన ప్రతినిధులు రాజస్థాన్ రాయల్స్‌తో ప్రాథమిక చర్చలు జరిపినట్లు సమాచారం. ఇక మరో రెండు ఫ్రాంచైజీలు కూడా గంభీర్‌ను కోచ్‌గా లేదా మెంటార్‌గా నియమించుకునేందుకు ఆసక్తి చూపుతున్నట్లు నివేదిక పేర్కొంది. వీటిలో ఒకటి ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటి కాగా.. మరొక జట్టు ఇప్పటివరకు ఒక్కసారి కూడా టైటిల్ సాధించలేదని వెల్లడించింది.ఐపీఎల్‌లో గంభీర్‌కు మంచి రికార్డు ఉంది. 2022, 2023 సీజన్లలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు మెంటార్‌గా వ్యవహరించాడు. కొత్త జట్టుగా బరిలోకి దిగిన లఖ్‌నవూను వరుసగా రెండు సీజన్లలో ప్లేఆఫ్స్‌కు చేర్చాడు. ఆ తర్వాత షారుఖ్ ఖాన్ వ్యక్తిగత ఆహ్వానం మేరకు తిరిగి కేకేఆర్‌కు మెంటార్‌గా వెళ్లాడు. గంభీర్ వ్యూహాలు, మార్గదర్శకత్వంలో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని కేకేఆర్ 2024లో ఐపీఎల్ టైటిల్ గెలిచి పదేళ్ల నిరీక్షణకు తెరదించింది. ఈ నేపథ్యంలో 2028 ఐపీఎల్ నాటికి గంభీర్ టీమిండియా కోచ్‌గా కొనసాగుతాడా? లేక తిరిగి ఐపీఎల్‌లోకి వస్తాడా? అన్నది ఆసక్తికరంగా మారింది.

బ్యాటింగ్‌లో తడబడిన భారత్.. నాలుగో టి-20లో కివీస్ ఘన విజయం

న్యూజిలాండ్‌తో జరిగిన నాలుగో టి-20లో భారత ఆటగాళ్లు లక్ష్య ఛేదనలో తడబడ్డారు. న్యూజిలాండ్ నిర్దేశించిన భారీ స్కోర్‌ని చేరుకోవడంలో విఫలమయ్యారు. 20 ఓవర్లలో 172 పరుగులు మాత్రమే చేయడంతో న్యూజిలాండ్ ఈ మ్యాచ్‌లో 87 పరుగుల తేడాతో విజయం సాధించి.. ఈ సిరిమాలో తొలి విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందు బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ గ్లెన్ ఫిలిప్స్ సెంచరీ, బ్రేస్‌వెల్ అర్ధ శతకాలతో రాణించడంతో 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 259 పరుగులు చేసింది. అయితే ఈ భారీ టార్గెట్‌ను ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత్‌కు డఫీ షాక్ ఇచ్చాడు. తొలి ఓవర్‌లోనే సంజూ శాంసన్(4), ఇషాన్ కిషన్(0)లను పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత జట్టు కోసం అభిషేక్ (27) కొంత మేరకు పోరాడిన ఫలితం లేదు. అభిషేక్ ఔట్ అయిన కొంత సమయానికే అయ్యర్(22) కూడా ఔట్ అయ్యాడు. ఇక అక్షర్ (7) స్వల్పస్కోర్‌కే వెనుదిరిగాడు. నితీశ్ (21), నమన్ ధీర్ (28)లు మెరుగైన బ్యాటింగ్ చేసి డగౌట్ చేరారు. ఈ దశలో జట్టును గెలిపించడానికి తిలక్ వర్మ పోరాడాడు. 35 బంతులు ఎదురుకొని 1 ఫోరు, 3 సిక్సులతో 35 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. ప్రిన్స్ యాదవ్ (18) ఫర్వాలేదు అనిపించాడు. దీంతో భారత్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది.. ఫలితంగా న్యూజిలాండ్ 87 పరుగుల తేడాతో విజయం సాధించింది. న్యూజిలాండ్ తరఫున అద్భుతంగా బ్యాటింగ్ చేసిన గ్లెన్ ఫిలిప్స్(107)కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

ముంబై ఇండియన్స్‌లో మార్పులు.. తెలుగోడికి కీలక పదవి!

ఐపీఎల్ 2027 సీజన్ మినీ వేలానికి ముందు ముంబై ఇండియన్స్ తమ కోచింగ్ స్టాఫ్‌ను పూర్తిగా ప్రక్షాళన చేసింది. ఇప్పటికే హెడ్ కోచ్‌గా కీరన్ పోలార్డ్‌ను నియమించిన ముంబై ఇండియన్స్.. సపోర్ట్ స్టాఫ్ మెంబర్స్ కూడా మార్చేసింది. సుదీర్ఘ కాలం జట్టుకు సేవలందించిన మహేళ జయవర్దనేతో పాటు లసిత్ మలింగా, పరాస్ మాంబ్రే, కార్ల్ హాప్‌కిన్సన్‌లకు వీడ్కోలు పలికిన ముంబై మేనేజ్‌మెంట్.. వారి స్థానాల్లో కొత్తవారిని నియమించింది.బ్యాటింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్పను ఎంచుకున్న ముంబై ఇండియన్స్.. బౌలింగ్ డెవలప్‌మెంట్ కోచ్‌గా ధావల్ కులకర్ణి, బౌలింగ్ కోచ్‌గా న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ మిచెల్ మెక్‌క్లెనగన్, ఫీల్డింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ కోచ్, తెలుగు తేజం టీ దిలీప్‌లను నియమించింది. ఈ మేరకు ముంబై ఇండియన్స్ శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేసింది. ఇందులో మిచెల్ మెక్‌క్లెనగన్, ధావల్ కులకర్ణి, రాబిన్ ఊతప్ప గతంలో ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిథ్యం వహించడం విశేషం.ముంబై సోషల్ మీడియా వేదికగా వరుస పోస్టుల్లో కొత్త కోచింగ్ స్టాఫ్‌కు స్వాగతం పలికింది. ముందుగా రాబిన్ ఊతప్పకు స్వాగతం పలుకుతూ.. 'తొలి సీజన్ నుంచి మా ప్రయాణంలో భాగమై.. ఇప్పుడు అపారమైన అనుభవంతో జట్టులోకి తిరిగి వస్తున్నారు. రాబిన్ ఊతప్పకు ఆటపై మంచి అవగాహన, అద్భుతమైన కమ్యూనికేషన్, యువ ఆటగాళ్లకు దిశానిర్దేశం చేసే సామర్థ్యం ఉంది. ముంబై జట్టులోకి తిరిగి స్వాగతం. రాబిన్ ఊతప్ప మా నయా బ్యాటింగ్ కోచ్'అని క్యాప్షన్‌గా పేర్కొంది.'మిచెల్ మెక్‌క్లెనగన్ తిరిగి సొంత గూటికి చేరాడు. అతను అభిమానుల ప్రియమైన ఆటగాడు.'అని తెలిపింది. అయితే అతని రోల్ ఏంటనే విషయాన్ని ప్రస్తావించలేదు. భారత జట్టు సాధించిన మూడు ఐసీసీ టైటిళ్ల నుంచి.. అద్భుతమైన ఫీల్డింగ్ మెడల్ వేడుకల క్షణాల వరకు టీకే దిలీప్ తన శక్తి, ఉత్సాహంతో అభిమానుల హృదయాలను గెలుచుకున్నారు. ఇప్పుడు అదే జోష్‌తో ఫీల్డింగ్ కోచ్‌గా ముంబై జట్టులోకి వస్తున్నారు. ముంబై లోకల్ బిడ్డ, దేశవాళీ క్రికెట్ దిగ్గజం.. ఇప్పుడు మా డెవలప్‌మెంట్ బౌలింగ్ కోచ్‌గా తిరిగి వస్తాడు.'అని ముంబై ఇండియన్స్ తన పోస్ట్‌లో పేర్కొంది.



కివీస్‌తో నాలుగో టీ20: ఫిలిప్స్ సూపర్ సెంచరీ.. భారత్ ముందు భారీ టార్గెట్!

ఆక్లాండ్ వేదికగా భారత్-న్యూజిలాండ్ జట్లు నాలుగో టీ20లో తలపడుతున్నాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కివీస్ భారీ స్కోర్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 259 పరుగులు సాధించింది. భారత్‌కు 260 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. గ్లెన్ ఫిలిప్స్(107; 49 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్సర్లు) సెంచరీతో చెలరేగాడు. మరో బ్యాటర్ బ్రేస్‌వెల్(65; 25 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లు) హాఫ్ సెంచరీతో రాణించాడు. వీరిద్దరూ కలిసి ఐదో వికెట్‌కు 40 బంతుల్లోనే 115 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.ఫిన్ అలెన్(31), మిచెల్(24) పర్వాలేదనిపించారు. సీఫర్ట్(3), జాకబ్స్(7), శాంట్నర్(5) విఫలమయ్యారు. స్మిత్(6×), మిల్నే(1×) నాటౌట్‌గా నిలిచారు. భారత బౌలర్లలో మయాంక్ యాదవ్ 3, అక్షర్ పటేల్, నితీశ్ కుమార్ రెడ్డి, ప్రిన్స్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్ తలొక వికెట్ పడగొట్టారు.

భారత్ చిత్తు.. పాకిస్థాన్ ఘన విజయం

హాంకాంగ్ సిక్సెస్ 2026 టోర్నీలో భారత్‌కు తొలి మ్యాచ్‌లోనే పరాజయం ఎదురైంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ చేతిలో టీమిండియా 4 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. భారత ప్లేయర్లు బ్యాటింగ్, బౌలింగ్‌లోనూ తీవ్రంగా విఫలమయ్యారు. బౌలర్లు ధారాళంగా పరుగులు సమర్పించుకోవడంతో 89 పరుగుల లక్ష్య ఛేదనకి దిగిన పాకిస్థాన్.. 3.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసి ఘన విజయం సాధించింది.మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత ఆరు ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 88 పరుగులు చేసింది. శశాంక్ సింగ్(40; 11 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) మినహా మిగతా బ్యాటర్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. రాహుల్ త్రిపాఠి(9), నితీశ్ రాణా(19), కెప్టెన్ కృనాల్ పాండ్య(0), రాహుల్ తెవాటియా(0) విఫలమయ్యారు. దీంతో భారత్ 5 వికెట్లు కోల్పోయి 88 పరుగులు మాత్రమే చేసింది. ఈ టోర్నీలో నమోదైన అత్యల్ప స్కోరు ఇదే కావడం గమనార్హం.89 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. ముఖ్యంగా అబ్బాస్ అఫ్రిది(35; 8 బంతుల్లో 1 ఫోర్, 5 సిక్సర్లు) తొలి ఓవర్‌లోనే కృనాల్ పాండ్య బౌలింగ్‌లో ఏకంగా ఐదు సిక్సర్లు బాదాడు. దీంతో పాక్ స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. కేవలం రెండు ఓవర్లలోనే జట్టు స్కోరు 59 పరుగులకు చేరింది. ఆ తర్వాత ఖవాజా నఫే(41) వేగంగా పరుగులు సాధించడంతో పాకిస్థాన్ 3.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో భారత్‌పై నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఈ మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్ యూఏఈ చేతిలో ఒక వికెట్ తేడాతో ఓటమిపాలైంది. దీంతో టోర్నీ నుంచి నిష్క్రమించే ప్రమాదంలో పడింది. అయితే భారత్‌పై విజయం సాధించి తిరిగి పోటీలో నిలిచింది. మూడు రోజుల వ్యవధిలోనే ముగియనున్న ఈ హాంకాంగ్ సిక్సెస్ టోర్నీలో గ్రూప్ విజేతలు సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తారు. నవంబర్ 1న మాంగ్‌కాక్‌లోని మిషన్ రోడ్ గ్రౌండ్‌లో ఫైనల్ మ్యాచ్ జరగనుంది

న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ప్రసిద్ధ్ కృష్ణ దూరం.. బీసీసీఐ కీలక ప్రకటన..

న్యూజిలాండ్‌తో జరగనున్న ఐదు వన్డేల సిరీస్‌కు ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ దూరమయ్యాడు. తొడ కండరాల గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో అతడిని జట్టు నుంచి తప్పిస్తున్నట్లు బీసీసీఐ ప్రకటించింది. వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్ సందర్భంగా ప్రసిద్ధ్ కృష్ణ ఎడమ తొడ కండరానికి గాయమైంది. అప్పటి నుంచి అతడు చికిత్స తీసుకుంటున్నాడు. మరోవైపు మహమ్మద్ సిరాజ్, నితీశ్ కుమార్ రెడ్డికి భారత్-ఎ జట్టులో ఆడే అవకాశాలు కల్పించింది న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో ఆడాలంటే ఫిట్‌నెస్ పరీక్షలో ప్రసిద్ధ్ ఉత్తీర్ణత సాధించాల్సి ఉంది. తాజాగా నిర్వహించిన ఫిట్‌నెస్ టెస్ట్‌లో అతడు విఫలమయ్యాయాడు. దీంతో ఐదు వన్డేల సిరీస్‌కు అతడు దూరమయ్యాడు. పూర్తిగా కోలుకున్న తర్వాతే ప్రసిద్ధ్ మైదానంలోకి దిగుతాడని బీసీసీఐ స్పష్టం చేసింది. ప్రసిద్ధ్ కృష్ణ వన్డే సిరీస్‌కు దూరమైనప్పటికీ న్యూజిలాండ్-ఎతో జరిగే చివరి నాలుగు రోజుల మ్యాచ్‌లో ఆడే అవకాశం ఉంది. అయితే దీనికి ముందుగా అతడు రిటర్న్ టు ప్లే (ఆర్‌టీపీ) ఫిట్‌నెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి మరోవైపు న్యూజిలాండ్-ఎతో జరిగే నాలుగు రోజుల మ్యాచ్‌కు ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ భారత్-ఎ జట్టుతో కలవనున్నాడు. అక్టోబర్ 31 నుంచి న్యూజిలాండ్-ఎతో ప్రారంభమయ్యే రెండో నాలుగు రోజుల మ్యాచ్‌లో అతడు ఆడనున్నాడు. టెస్ట్ సిరీస్‌కు ముందు మ్యాచ్ ప్రాక్టీస్ పొందడం సిరాజ్‌కు ఉపయోగపడనుంది. అలాగే ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి కూడా మూడో నాలుగు రోజుల మ్యాచ్‌లో ఆడనున్నాయి. తొలి వన్డే పూర్తయిన తర్వాత న్యూజిలాండ్-ఎతో జరిగే మూడో నాలుగు రోజుల మ్యాచ్ కోసం భారత్-ఎ జట్టుతో కలవనున్నాడు.

ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ కోచ్‌గా రాబిన్ ఊతప్ప

ముంబై: టీమిండియా మాజీ బ్యాటర్ రాబిన్ ఊతప్పఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా నియమితుడయ్యాడు. వచ్చే సీజన్ నుంచి ఊతప్ప.. ముంబై జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా కొనసాగనున్నాడు. ఇక బౌలింగ్ కోచ్‌గా మిచెల్ మెక్‌క్లెనాగన్‌ను తీసుకున్నారు. టీ దిలీప్‌ను ఫీల్డింగ్ కోచ్, బౌలింగ్ డెవలప్మెంట్ కోచ్‌గా ధావల్ కులకర్ణిని నియమించారు. ఇటీవలే ఆ జట్టు ప్రధాన కోచ్‌గా కీరన్ పోలార్డ్‌ను నియమించిన విషయం తెలిసిందేగతంలో ఊతప్ప, మెక్‌క్లెనాగన్ ముంబై తరపున ఆడారు. కివీస్ బౌలర్ అయిన మెక్‌క్లెనాగన్ ముంబై తరపున 56 మ్యాచ్‌లు ఆడి 71 వికెట్లు తీసుకున్నాడు. 2015, 2019 టైటిల్స్ గెలిచిన ముంబై బృందంలో అతను ఉన్నాడు. ముంబై తరపున ఆడిన ఒకే సీజన్‌లో ఊతప్ప 14 మ్యాచుల్లో 320 రన్స్ చేశాడు. కోల్‌కతా, చెన్నై జట్ల తరపున కూడా ఊతప్ప ఆడాడు.

సినిమా

సాయి పల్లవి సరికొత్త రికార్డ్!

హీరోయిన్లుగా ఎదగాలంటే గ్లామర్ షో చేయాల్సిన అవసరం లేదని సాయి పల్లవి నిరూపించారు. ఎటువంటి హంగులు ఆర్భాటాలు లేకుండా, కేవలం తన నాచురల్ నటనతోనే ఇండియా మొత్తం తిరుగులేని పాపులారిటీ సంపాదించుకున్నారు. దర్శకుడు నితేష్ తివారీ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'రామాయణం' కోసం సాయి పల్లవి భారీ రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆమె పారితోషికం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. అయినా భారీ పారితోషికం: సాధారణంగా పెద్ద పాన్ ఇండియా సినిమాల్లో హీరోయిన్ల గ్లామర్‌కే ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తుంటారు. కానీ సాయి పల్లవి మాత్రం మొదటి నుంచి మేకప్, ఎక్స్‌పోజింగ్‌లకు దూరంగానే ఉంటున్నారు. కేవలం తన నటనతోనే కోట్ల మంది ఫ్యాన్స్ మనసులను గెలుచుకున్నారు. ఇప్పుడు 'రామాయణం' రెండు భాగాల కోసం రూ. 7 కోట్లు తీసుకోవడం ద్వారా, కేవలం నటనను నమ్ముకుని అత్యధిక రీతిలో పారితోషికం పొందే హీరోయిన్లలో ఒకరిగా నిలిచారు. సీతాదేవి పాత్రకు పర్ఫెక్ట్ ఛాయిస్: మన పురాణాల్లో 'సీతాదేవి' పాత్ర చేయడం ఏ నటికైనా చాలా పెద్ద విషయం. ప్రేక్షకుల్లో సీత పాత్రపై ఉన్న గౌరవానికి సాయి పల్లవి రూపం, ప్రవర్తన పర్ఫెక్ట్‌గా సరిపోతాయని డైరెక్టర్ నమ్మారు. ఇక ఎలాంటి గొడవలు, వివాదాలు లేని ఆమె క్లీన్ ఇమేజ్, సింపుల్ లుక్ ఈ క్యారెక్టర్‌కు బాగా సెట్ అవుతాయని అనుకుని ఆమెను ఎంపిక చేశారు. సౌత్ నుంచి నేరుగా బాలీవుడ్ పెద్ద ప్రాజెక్ట్‌లోకి: తెలుగు, తమిళ సినిమాల్లో పక్కింటి అమ్మాయిలా కనిపిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సాయి పల్లవికి ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంది. ఆమె సినిమాలో ఉందంటే ఆ సినిమాపై అంచనాలు పెరుగుతాయి. అందుకే నార్త్, సౌత్ ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి బాలీవుడ్ మేకర్స్ కూడా ఆమెను తమ సినిమాల్లో హీరోయిన్‌గా తీసుకుంటున్నారు. గ్లామర్ షోలకు దూరంగా ఉంటూనే ఇంతటి క్రేజ్, మార్కెట్ సంపాదించడం సాయి పల్లవికి మాత్రమే సాధ్యమైందని చెప్పొచ్చు. కొత్త హీరోయిన్లకు ఒక రోల్ మోడల్: ఇండస్ట్రీలో స్టార్‌డమ్ సంపాదించడానికి గ్లామర్ ఒక్కటే ముఖ్యం కాదని సాయి పల్లవి నిరూపించారు. మంచి కథలు, నటనకు ప్రాధాన్యం ఉన్న సినిమాలు ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు 'రామాయణం' సినిమాతో ఆమె క్రేజ్ మరింత పెరుగుతుందేమో చూడాలి. ఈ సినిమా రెండు భాగాలుగా రానుండగా, మొదటి భాగం నవంబర్ 5న విడుదల కానుంది. సినిమా ఇండస్ట్రీలో పాత పద్ధతులను మారుస్తూ సాయి పల్లవి సాధిస్తున్న ఈ విజయం నిజంగా గ్రేట్. షో ఆఫ్‌ల కంటే మంచి కథ, నిజాయితీ ఉన్న నటనకే జనాలు ఎప్పుడూ రెస్పెక్ట్ ఇస్తారని ఆమె మరోసారి ప్రూవ్ చేశారు. వెండితెరపై సీతాదేవిగా ఆమెను చూడటానికి ఇప్పుడు దేశమంతటా ఉన్న సినిమా అభిమానులు చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

అల్లు అర్జున్ ఒకసారి చేసిన హీరోయిన్ తో మళ్లీ చెయ్యడా?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, అందాల భామ పూజా హెగ్డే కాంబినేషన్‌కు టాలీవుడ్‌లో ఎంతటి క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే ఇటీవల ఒక టాక్ షోలో పూజా హెగ్డే చేసిన సరదా వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. బన్నీ హీరోయిన్లను రిపీట్ చేయరంటూ ఆమె చేసిన కామెంట్‌ను అల్లు అర్జున్ డై హార్ట్ ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. మరి ఈ సరదా వ్యాఖ్యల వెనుక అసలు నిజం ఏంటో ఇప్పుడు చూద్దాం.. సాయి పల్లవి సరికొత్త రికార్డ్! జగపతి బాబు షోలో ఆసక్తికర సంభాషణ: సీనియర్ నటుడు జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్ము రా' సీజన్ 2 షోలో పూజా హెగ్డే అతిథిగా పాల్గొన్నారు. ఈ షోకి అల్లు అర్జున్ లైవ్ ఫోన్ కాల్ ద్వారా సర్ప్రైజ్ ఎంట్రీ ఇచ్చారు. ఈ సందర్భంగా బన్నీ సరదాగా మాట్లాడుతూ.. "నిన్ను.. నా సినిమాలో నటించమని అడిగితే.. నాతో పని చేయడం ఆసక్తి లేదని చెప్పావట కదా.. నిజమేనా? అని ప్రశ్నించారు. నిజానికి అల్లు అర్జున్ తన సినిమాలలో హీరోయిన్లను రిపీట్ చేయడానికి ఎక్కువగా ఇష్టపడరనే పేరుంది. కేథరిన్ ట్రెసా , రష్మిక మందన్న ('పుష్ప' సిరీస్) మినహా బన్నీ చాలా వరకు ప్రతి సినిమాకు కొత్త హీరోయిన్లతోనే జోడీ కట్టారు. అయితే కేథరిన్ రోల్స్ పెద్దగా లీడ్ స్కోప్ లేనివి కాగా, రష్మికతో చేసింది ఒకే క్రమమైన ఫ్రాంచైజీ సినిమా. కానీ, ప్రధాన కథానాయకిగా మాత్రం అల్లు అర్జున్ సరసన 'దువ్వాడ జగన్నాథమ్', 'అల వైకుంఠపురములో' వంటి రెండు చిత్రాలలో వరుసగా రిపీట్ అయిన ఒకే ఒక్క హీరోయిన్ పూజా హెగ్డే కావడం విశేషం. ఫ్యాన్స్ హర్ట్ కావడానికి అసలు కారణం: ఇలా మెయిన్ హీరోయిన్‌గా తనను ఏకంగా రెండుసార్లు రిపీట్ చేసిన అల్లు అర్జున్‌తో మాట్లాడుతూ, పూజా హెగ్డే అలా అనడం బన్నీ అభిమానులకు అస్సలు నచ్చలేదు. మా హీరో నీకు ఏకంగా రెండుసార్లు పెద్ద అవకాశాలు ఇస్తే, నువ్వు మాత్రం ఆయనెవరినీ రిపీట్ చేయరంటూ పబ్లిక్‌గా అనడం కరెక్ట్ కాదని ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. ఈ కామెంట్లు ప్రస్తుతం నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఒక్రీబనీ ఖీవజీట - దిశా పటానీ ఫోకస్ మొత్తం అక్కడేనా.. వర్క్ అవుట్ అవుతుందా? బన్నీ ఇచ్చిన అదిరిపోయే కౌంటర్: పూజా హెగ్డే అలా అనగానే అల్లు అర్జున్ కూడా ఏమాత్రం తగ్గకుండా వెంటనే స్పందించారు. "ఆమె తన హీరోలను మళ్లీ రిపీట్ చేయవచ్చని నేను అనుకుంటున్నాను" అంటూ ఆమెకు అప్పటికప్పుడే అదిరిపోయే ఫన్నీ కౌంటర్ ఇచ్చారు. బన్నీ ఇచ్చిన ఈ సాలిడ్ రిప్లైతో అక్కడున్న వారందరూ నవ్వుకోగా, ఫ్యాన్స్ మాత్రం ఈ వీడియోను తెగ షేర్ చేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ఇక మొత్తానికి చూస్తే, సరదాగా సాగిన ఆ షోలో పూజా హెగ్డే చేసిన వ్యాఖ్యలు కాస్తా ఇప్పుడు అల్లు అర్జున్ అభిమానుల ఆగ్రహానికి కారణమయ్యాయి. ఇక ఏది ఏమైనా, స్టార్స్ మధ్య జరిగే ఇలాంటి చిన్నపాటి జోకులు కొన్నిసార్లు సోషల్ మీడియాలో పెద్ద ట్రెండ్‌గా మారుతుంటాయి. దీనిపై మున్ముందు పూజా హెగ్డే ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

జాన్వీ కపూర్ తప్పు ఏముంది ?

నటి జాన్వీ కపూర్ ప్రస్తుతం తను పెద్ది సినిమా పైన చేసిన వ్యాఖ్యల కారణంగా వార్తల్లో నిలుస్తున్నారు. ఈ సినిమాలో ఆమె పాత్ర గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. కొంతమంది ఆమెను విమర్శిస్తుంటే, మరికొందరు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. అయితే ఇక్కడ పెద్ద ప్రశ్న ఏమిటి అంటే.. హీరోయిన్‌ను మాత్రమే తప్పుపట్టడం ఎంతవరకు కరెక్ట్. జాన్వీ కపూర్ రామ్ చరణ్ హీరోగా నటించిన పెద్ది సినిమాలో పాత్ర వల్ల ఎన్నో వివాదాలు ఎదుర్కొంది.. సాధారణంగా ఒక సినిమా కథ, అందులో హీరోయిన్ పాత్ర ఎలా ఉండాలి అనేది ప్రధానంగా దర్శకుడు, రచయిత నిర్ణయిస్తారు. అలాంటప్పుడు ఆ పాత్ర విషయంలో హీరోయిన్‌ను మాత్రమే ఎందుకు విమర్శించాలి అనేది చాలామందికి వచ్చే ప్రశ్న. సినిమా అనేది ఎంతోమంది కలిసి చేసే పని. దర్శకుడు కథ రాస్తారు. రచయిత పాత్రలను రూపొందిస్తారు. ఆ పాత్రలకు అనుగుణంగా నటీనటులు నటిస్తారు. ఒక సినిమాలో హీరోయిన్ పాత్రకు తక్కువ ప్రాధాన్యత ఇచ్చినా, ఆమె పాత్రను కేవలం పాటలు, ప్రేమ సన్నివేశాలకే పరిమితం చేసినా దానికి హీరోయిన్ ఒక్కరినే బాధ్యురాలిగా చేయలేం. హీరోయిన్లు కూడా తమ వృత్తిని గౌరవిస్తారు. తమకు ఇచ్చిన పాత్రలో దర్శకుడు చెప్పిన విధంగా నటించడం వారి పని. ఒక పాత్రను అంగీకరించినంత మాత్రాన అందులోని ప్రతి అంశానికి హీరోయిన్ మాత్రమే బాధ్యత వహించాలని చెప్పడం సరైన పద్ధతి కాదు. కథ విన్న తర్వాత సినిమా చేయాలని నిర్ణయించుకోవడం ఆమె వ్యక్తిగత నిర్ణయం. కాబట్టి బాధ్యత అనేది దర్శకుడు, రచయిత, నటి.. ఇలా సినిమా నిర్మాణంలో భాగమైన అందరికీ ఉంటుంది. చాలా సినిమాల్లో హీరో పాత్రకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ, హీరోయిన్ పాత్రను మాత్రం పరిమితం చేస్తున్నారు. ఈ పరిస్థితి మారాలి. హీరోయిన్లకు కూడా కథలో బలమైన పాత్రలు, మంచి సంభాషణలు, నటనకు అవకాశం ఉండే సన్నివేశాలు రాయాలి. జాన్వీ కపూర్ విషయంలో కూడా ఒక నటిని మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం కంటే, ఆమె పాత్రను ఎలా రాశారు.. దర్శకుడు ఎలాంటి ఆలోచనతో ఆ పాత్రను రూపొందించారు.. అనే విషయాలను చర్చించడం అవసరం. అలాకాకుండా ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలామంది జాన్వి కపూర్ పైనే నింద మొత్తం వేసేస్తున్నారు. ఇది తప్పకుండా కరెక్ట్ కాదనే చెప్పాలి. హీరోయిన్లను విమర్శించడం సులభమే.. కానీ వారి పాత్రలను రాసే దర్శకులు, రచయితల బాధ్యతను కూడా ప్రశ్నించాలి. అప్పుడే సినిమా పరిశ్రమలో మహిళా పాత్రలకు సరైన ప్రాధాన్యత లభిస్తుంది.

లైవ్ సర్‌ప్రైజ్ కాల్స్‌తో సెన్సేషన్.. టాక్ షోల ప్రమోషనల్ స్ట్రాటజీ!

ఇటీకాల కాలంలో టెలివిజన్ మరియు ఓటీటీ టాక్ షోల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. కేవలం సిట్టింగ్ ఇంటర్వ్యూలు, రొటీన్ ప్రశ్నలతో కాలం చెల్లిపోయింది. జగపతి బాబు హోస్ట్ చేస్తున్న 'జయమ్ము నిశ్చయమ్ము రా' సీజన్ 2 షోలో పూజా హెగ్డే పాల్గొన్న ఎపిసోడ్‌కు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇచ్చిన లైవ్ ఫోన్ కాల్ సరికొత్త సెన్సేషన్ సృష్టించింది. ఇలాంటి నాన్-స్క్రిప్టెడ్, సర్‌ప్రైజ్ ఎలిమెంట్స్‌తో టాక్ షోల మేకర్స్ నెట్టింట గంటల్లోనే మిలియన్ల వ్యూస్ రాబడుతున్న ఆ పబ్లిసిటీ టెక్నిక్ ఏంటో ఇప్పుడు చూద్దాం.. ఒక్రీబని ఖీవజీట - కమర్షియల్ హంగులు లేకుండానే పాన్ ఇండియా క్రేజ్.. సాయి పల్లవి సరికొత్త రికార్డ్! రొటీన్ ఇంటర్వ్యూలకు కాలం చెల్లింది: ఒకప్పుడు టీవీ షోలు లేదా ఓటీటీ టాక్ షోలు అంటే కేవలం సినిమా ముచ్చట్లు, సాధారణ ప్రశ్నలు, జవాబులతో సాగిపోయేవి. కానీ నేటి డిజిటల్ యుగంలో ప్రేక్షకుడి దృష్టిని ఆకర్షించడం అంత తేలికైన విషయం కాదు. అందుకే షో నిర్వాహకులు ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని కోరుకుంటున్నారు. సెలబ్రిటీల మధ్య జరిగే సరదా సంభాషణలు, మునుపు ఎన్నడూ చూడని కొత్త కోణాలను బయటపెట్టేలా సరికొత్త ప్రమోషనల్ వ్యూహాలను రచిస్తున్నారు. "జయమ్ము నిశ్చయమ్మురా' షోలో జగపతి బాబు సడన్‌గా అల్లు అర్జున్‌కు ఫోన్ చేయడం హైలైట్‌గా నిలిచింది. ఆ సమయంలో బన్నీ ఇచ్చిన ఫన్నీ కౌంటర్లు అందరినీ నవ్వించాయి. పూజా హెగ్డే "నువ్వు నన్ను రిపీట్ చేయవు కదా" అని అడగ్గా, బన్నీ "నువ్వే ఒకే హీరోలతో నటించడం మార్చుకో" అంటూ సరదాగా కౌంటర్ ఇచ్చాడు. ఈ సంభాషణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అల్లు అర్జున్ ఒకసారి చేసిన హీరోయిన్ తో మళ్లీ చెయ్యడా? సోషల్ మీడియాలో ప్రోమోలు విడుదలైన గంటల వ్యవధిలోనే మిలియన్ల కొద్దీ వ్యూస్ రావడానికి ఇలాంటి లైవ్ సర్‌ప్రైజ్ కాల్సే ప్రధాన కారణం అవుతున్నాయి. హీరో హీరోయిన్ల మధ్య ఉండే రియల్ బాండింగ్, వారిపై వచ్చే మీమ్స్, ట్రెండింగ్ చర్చలు షోకి ఉచితంగానే భారీ పబ్లిసిటీ తెచ్చిపెడుతున్నాయి. రాబోయే రోజుల్లో టాక్ షోల ట్రెండ్ ఇదే: ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడంలో కేవలం సినిమా కంటెంట్ మాత్రమే కాదు, ఇలాంటి రియాల్టీ షోల మ్యాజిక్ కూడా చాలా కీలకంగా మారుతోంది. ఒక షోని పెద్ద హిట్ చేయాలంటే సెలబ్రిటీల స్టార్‌డమ్‌ను ఏ విధంగా వాడుకోవాలో ఈ ట్రెండ్ స్పష్టం చేస్తోంది. ఇక భవిష్యత్తులో ఓటీటీల్లో వచ్చే ప్రతీ టాక్ షో కూడా ఇలాంటి సర్‌ప్రైజ్ ఎలిమెంట్స్‌తోనే ప్రేక్షకులను కట్టిపడేయడానికి సిద్ధమవుతోంది. సర్‌ప్రైజెస్‌తోనే షోల సక్సెస్: మొత్తానికి చూస్తే, రొటీన్ ఫార్మాట్లను పక్కన పెట్టి ఇలాంటి లైవ్ ఫోన్ కాల్స్, ఫన్నీ కౌంటర్లతో సాగే టాక్ షోలు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన రాబడుతున్నాయి. ఇక పూజా హెగ్డే, అల్లు అర్జున్ మరియు జగపతి బాబుల కలయికతో ట్రెండ్ అయిన ఈ ఎపిసోడ్, ఫ్యూచర్‌లోని షోలకు ఒక కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**